News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :294 | ఖమ్మం | బుధవారం, నవంబర్ 25, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## కార్లు, ఏసీలు.. సర్కారీ కొలువులు!

- అయినా పేదల జాబితాలోనే.. ఉచిత రేషన్ బియ్యం పొందుతున్న అనర్హులు
- దేశవ్యాప్తంగా 13.2 శాతం మంది అనర్హుల గుర్తింపు
- పట్టణ ప్రాంతాల్లోనే అధికంగా అక్రమ లబ్ధిదారులు
- ఆహార సబ్సిడీపై కేంద్రానికి రూ.2.28 లక్షల కోట్ల భారం



## ఆస్తులు తీసుకొని తల్లిదండ్రులను రోడ్డున పడేస్తే మూడేళ్ల జైలు

- కేరళం సీఎం సంచలన నిర్ణయం
- అసెంబ్లీలో సూతన చట్టం ఆమోదించిన కేరళం ప్రభుత్వం
- వృద్ధుల కోసం ప్రత్యేక శాఖను తెచ్చిన తొలి రాష్ట్రంగా కేరళం
- గవర్నర్ ఆమోదం రాగానే నిబంధనలు పక్కాగా అమలు
- పతనపురంలో రూ.20 కోట్లతో వృద్ధుల కోసం 'పితృమందిరం'

# తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక వేదిక

- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు
- 80 వేల చదరపు మీటర్లలో ఆరు ఎగ్జిబిషన్ హాళ్లు..
- 1,000కిపైగా కంపెనీల భాగస్వామ్యం
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు..
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- రక్షణ రంగానికి ప్రత్యేక ఆకర్షణ
- స్టార్టప్‌లు, ఫార్మా రంగాలకు ప్రాధాన్యం




హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలిపే లక్ష్యంతో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఈ మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏర్పాట్ల పురోగతిని పరిశీలించారు. గ్లోబల్ సమ్మిట్‌లో సుమారు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో భారీ మల్టీ సెక్టోరల్ ఎక్స్‌పో నిర్వహించనున్నారు. రక్షణ రంగం, స్టార్టప్‌లు, ఫార్మా, లైఫ్ సైన్సెస్, వ్యవసాయం, విద్య, సాంకేతికత తదితర రంగాలకు ప్రత్యేక ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో వివరాలు 2లో..



## ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ ఆహ్వానం

- డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు సదస్సు
- 1,500 మందికిపైగా అంతర్జాతీయ ప్రతినిధులు
- 1,000కుపైగా కంపెనీలతో మల్టీ సెక్టార్ ఎక్స్‌పో
- డిఫెన్స్, ఫార్మా, ఏఐ, గేమింగ్ రంగాలకు ప్రాధాన్యం
- ఫేషియల్ రికగ్నిషన్‌తో పటిష్ఠ భద్రత
- సమన్వయంతో పనులు పూర్తి చేయాలి: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్

తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026'కు ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ శివారులోని భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న ఈ సదస్సు ఏర్పాట్లను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక నిర్మాణం, ఎక్స్‌పో జోన్, భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, అతిథుల వివరాలు 2లో..

## శబరిమలకు తగ్గిన అయ్యప్ప భక్తులు..



- బుకింగ్ వ్యవస్థలో లోపాలే కారణం!
- వర్చువల్ క్యూ విధానంపై అనుమానాలు..
- స్పాట్ బుకింగ్‌లు పెంచేందుకు కేరళ సర్కార్ యోచన
- రోజుకు 6 వేల మంది బుకింగ్ చేసుకున్నా దర్శనానికి రావడం లేదు
- స్లాట్‌లను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు
- హైకోర్టు అనుమతి కోసం ఎదురుచూపు

## అంతరిక్షంలో అణ్వాయుధాలు.. రష్యా భారీ స్కెచ్!

- 2026 చివరి నాటికి అణు ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధం?
- జర్మనీ నిఘా నివేదికలో సంచలన అంశాలు
- కేవలం 60 రోజుల్లోనే ప్రయోగానికి సన్నాహాలు?
- స్టార్‌లింక్ వంటి ఉపగ్రహ నెట్‌వర్క్‌లే లక్ష్యమా?
- ఆరోపణలను ఖండించిన మాస్కో



# కోటి మంది మహిళలకు పండుగ కానుక!

- ఈ నెల 26న అచ్చంపేటలో పంపిణీకి శ్రీకారం చుట్టనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- చిలుకపచ్చ రంగులో ఆకర్షణీయమైన డిజైన్లు.. రెండు రకాల చీరల పంపిణీ
- గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షలు.. పట్టణాల్లో 35 లక్షల మంది మహిళలకు లబ్ధి
- నేత కార్మికులకు ఉపాధి కల్పించేలా తయారీ



హైదరాబాద్

తెలంగాణలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఇందిరమ్మ చీరల కానుక అందించేందుకు సిద్ధమైంది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు చీరలను పంపిణీ చేయనుంది. ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసింది. మహిళల అభిరుచులకు అనుగుణంగా ఆకర్షణీయమైన చిలుకపచ్చ రంగులో చీరలను ప్రత్యేకంగా రూపొందించడం విశేషం. మహిళలకు అందించే చీరలను నాణ్యత, మన్నికకు ప్రాధాన్యమిస్తూ వివరాలు 2లో..




## పదోన్నతుల జాప్యంపై జీఎస్టీ అధికారుల నిరసన

- మూడు దశాబ్దాల సర్వీసుకూ ఒక్క ప్రమోషనేనా?
- నవంబర్ 27 వరకు నల్లబ్యాడ్జీలతో ఆందోళన
- క్యాడర్ పునర్వ్యవస్థీకరణకు డిమాండ్

# ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తారా?

- నీక్కైత్తవయ్యా రేవంత్ అంటే.. మాపై దుమ్మెత్తి పోస్తున్నారు!
- తెలంగాణ నీటి హక్కులపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్‌పై బురద చల్లుతారా?
- సీఎం వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు.. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు
- పాలమూరు ప్రాజెక్టుల కోసం కేసీఆర్ హయాంలో రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం
- లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని వెల్లడి



హైదరాబాద్

తెలంగాణ నీటి హక్కులు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాలు, ప్రాజెక్టుల నిర్మాణం, ఆయకట్టు విస్తరణపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రయోజనాల వివరాలు 2లో..



## పంజాబ్‌లో పాత మిత్రుల కొత్త ప్రయాణం

- ఆరేళ్ల విరామానికి తెర..
- మళ్లీ ఎన్డీఏ గూటికి అకాలీదళ్!
- పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-అకాలీదళ్ కలిసి పోటీ..
- సీఎం పదవి అకాలీదళ్‌కే: అమిత్ షా

# తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక వేదిక

-మొదటిపేజీ తరువాయి

ఒక ఎగ్జిబిషన్ హాల్ మాత్రమే ఉండగా, ఈసారి ఆరు ప్రదర్శనశాలలతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమ్మిట్‌లో దేశవిదేశాలకు చెందిన 1,000కిపైగా కంపెనీలు పాల్గొనే అవకాశం ఉంది. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన సుమారు 1,500 మంది సీఈఓలు, మేనేజింగ్ డైరెక్టర్లు, పెట్టుబడిదారులు, రాయబారులు తమ హాజరును ధ్రువీకరించినట్లు సమాచారం. పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఒప్పందాలు, ఆధునిక సాంకేతికత, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక చర్చలు జరగనున్నాయి. రక్షా ఎక్స్‌పోలో రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్ష పరిశోధనలు, సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన ఆధునిక పరికరాలు ప్రదర్శించనున్నారు. డ్రోన్లు, రోబోటిక్స్, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతోపాటు వైమానిక విన్యాసాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారు. డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### స్టార్టప్‌లు, ఫార్మా రంగాలకు ప్రాధాన్యం

స్టార్టప్ పెవిలియన్‌లో 136 స్టార్టప్‌ల ఆవిష్కరణలను ప్రదర్శించనున్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా మౌలిక సదుపాయాల సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను ఆహ్వానిస్తున్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పోలో సుమారు 60 కంపెనీలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాలకు సంబంధించి ఇండియా జాయ్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు.

### తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక వేదిక

రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, చేనేత సంప్రదాయాలు, బతుకమ్మ, కాకతీయుల శిల్పకళ, నిర్మల్ చిత్రకళ, జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులను ప్రత్యేక తెలంగాణ పెవిలియన్‌లో ప్రదర్శించనున్నారు. సమ్మక్క-సారలమ్మ ఆలయ తోరణాల స్ఫూర్తితో ప్రదర్శన ప్రాంగణాన్ని తీర్చిదిద్దే ఆలోచనను సీఎం అధికారులతో పంచుకున్నారు. రాష్ట్ర పర్యాటక రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.

### వాతావరణ మార్పులపై ప్రత్యేక చర్చలు

సమ్మిట్‌లో భాగంగా డిసెంబర్ 8న తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్




నిర్వహించనున్నారు. ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు, కరువు పరిస్థితులు, తాగునీటి భద్రత, వ్యవసాయం, పశుసంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ వంటి అంశాలపై శాస్త్రవేత్తలు, రైతులు, అంతర్జాతీయ నిపుణులు చర్చించనున్నారు. సుమారు 200 మంది నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించారు.

### ప్రతినిధులకు ప్రత్యేక లైజనింగ్ అధికారులు

సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి అంతర్జాతీయ ప్రతినిధికి ప్రత్యేక లైజనింగ్ అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. విమానాశ్రయం నుంచి వసతి, రవాణా, సమావేశాల వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు ఆహ్వానాలు పంపాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### డిసెంబర్ 10 నుంచి ప్రజలకు ప్రదర్శనలు

డిసెంబర్ 7 నుంచి 9 వరకు అంతర్జాతీయ సదస్సు నిర్వహించనుండగా, డిసెంబర్ 10 నుంచి 13 వరకు సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఔత్సాహికులు ప్రదర్శనలను సందర్శించేలా ఏర్పాట్లు చేయనున్నారు. రాష్ట్ర పారిశ్రామిక సామర్థ్యం, సాంకేతిక పురోగతి, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం. ముఖ్యమంత్రి సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

వసతి తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణ పారిశ్రామిక, ఆర్థిక సామర్థ్యాన్ని అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పడమే ఈ సమ్మిట్ ప్రధాన ఉద్దేశమని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులకు తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను వివరించేందుకు ఈ సదస్సు కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యమున్న మానవ వనరులు, ప్రభుత్వ పారిశ్రామిక విధానాలను అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేయనున్నట్లు తెలిపారు.

### 1,500 మందికిపైగా ప్రముఖుల రాక

ఈ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా సుమారు 1,500 మందికిపైగా సీఈవోలు, పెట్టుబడిదారులు, దౌత్యవేత్తలు హాజరుకానున్నారు. వివిధ దేశాలు, అంతర్జాతీయ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉండటంతో ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు కొత్త పెట్టుబడులు రావడంతో పాటు అంతర్జాతీయ వ్యాపార సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

### కీలక రంగాలతో మల్టీ సెక్టార్ ఎక్స్‌పో

సమ్మిట్‌లో భాగంగా భారీ మల్టీ సెక్టార్ ఎక్స్‌పోను ఏర్పాటు చేస్తున్నారు. డిఫెన్స్, ఫార్మా, గేమింగ్, కృత్రిమ మేధ (ఏఐ) తదితర కీలక రంగాలకు చెందిన 1,000కుపైగా కంపెనీలు ఇందులో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించారు. ఆయా రంగాల్లో వస్తున్న సాంకేతిక మార్పులు, నూతన ఆవిష్కరణలు, పెట్టుబడి అవకాశాలను ప్రదర్శించేందుకు ఈ ఎక్స్‌పో ఉపయోగపడనుంది. పరిశ్రమల మధ్య భాగస్వామ్యాలు, వ్యాపార ఒప్పందాలకు కూడా ఇది వేదికగా నిలవనుంది.

### భద్రతకు అత్యాధునిక సాంకేతికత

అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఫేషియల్ రికగ్నిషన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించి పటిష్ఠ భద్రత కల్పించాలని భావిస్తోంది. అతిథుల రాకపోకలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వసతి, అత్యవసర సేవల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

### గడువులోగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

సమ్మిట్ నిర్వహణకు సంబంధించిన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. వేదిక నిర్మాణం, ఎక్స్‌పో జోన్ ఏర్పాట్లు, విద్యుత్, రవాణా, పారిశుధ్యం, అతిథుల వసతి వంటి అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు.

### పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం

తెలంగాణను ప్రపంచ పారిశ్రామిక పటంలో మరింత బలంగా నిలబెట్టేందుకు ఈ గ్లోబల్ సమ్మిట్ దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ కంపెనీలను రాష్ట్రానికి ఆకర్షించడం, కొత్త పరిశ్రమల స్థాపనకు అవకాశాలు కల్పించడం, ఉపాధి అవకాశాలను పెంచడం వంటి లక్ష్యాలతో సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ వేదిక ద్వారా కుదిరే పెట్టుబడి ప్రతిపాదనలు, ఒప్పందాలు కార్యరూపం దాల్చితే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం లభించే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌కు భవిష్యత్తులో నీటి గండం!

**హైదరాబాద్:** వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరానికి భవిష్యత్తులో తాగునీటి సరఫరా పెద్ద సవాలుగా మారనుంది. పెరుగుతున్న జనాభా, కొత్త నివాస ప్రాంతాలు, పారిశ్రామిక అవసరాలతో నీటి డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం నగరానికి కేటాయించిన నీటి వనరులను దాదాపు పూర్తిస్థాయిలో వినియోగించుకునే పరిస్థితి నెలకొంది. 2030 తర్వాత పెరిగే అవసరాలను తీర్చాలంటే కృష్ణా లేదా గోదావరి నదుల నుంచి అదనపు నీటి కేటాయింపులు కీలకం కానున్నాయి.

### ఏడాదికి 55.79 టీఎంసీల నీటి కేటాయింపు

హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం ఏడాదికి మొత్తం 55.79 టీఎంసీల నికర జలాలను కేటాయించారు. ఇందులో కృష్ణా, గోదావరి, మంజీరా, సింగూరు నదులతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల నీరు కూడా ఉంది. ప్రస్తుతం జంట జలాశయాలు, సింగూరు, కృష్ణా నీటి కేటాయింపులను దాదాపుగా పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నారు. గోదావరి కేటాయింపుల్లో ఇంకా సుమారు 20 టీఎంసీల నీటిని వినియోగించుకోవాల్సి ఉంది. ఇందుకోసం గోదావరి తాగునీటి పథకం రెండో, మూడో దశ పనులు కొనసాగుతున్నాయి.

### రోజుకు 560 ఎంజీడీల సరఫరా

ప్రస్తుతం హైదరాబాద్ మహానగరానికి జలమండలి రోజుకు సుమారు 560 ఎంజీడీల నీటిని సరఫరా చేస్తోంది. గోదావరి రెండో, మూడో దశల పనులు పూర్తయితే అదనంగా మరో 301 ఎంజీడీల నీరు అందుబాటులోకి వస్తుందని అంచనా. దీంతో ప్రస్తుతం కేటాయించిన నీటి వనరులను మరింత సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఈ కేటాయింపులు, ప్రాజెక్టుల ఆధారంగా 2030 వరకు నగర తాగునీటి అవసరాలు తీరుతాయని అంచనా వేస్తున్నారు.

### 2035 నాటికి మరో 172 ఎంజీడీలు అవసరం

నగర విస్తరణకు అనుగుణంగా తాగునీటి డిమాండ్ కూడా పెరుగుతోంది. అంచనాల ప్రకారం 2035 నాటికి హైదరాబాద్‌కు ప్రస్తుతం అందుతున్న సరఫరాకు అదనంగా



మరో 172 ఎంజీడీల నీరు అవసరమవుతుంది. ఈ నేపథ్యంలో కృష్ణా లేదా గోదావరి నదుల నుంచి అదనపు నీటి కేటాయింపులు పొందాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొత్త నీటి వనరులపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టకపోతే భవిష్యత్తులో సరఫరాపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

### భూగర్భ జలాలపైనా ఒత్తిడి

నగరంలో భూగర్భ జలమట్టాలు తగ్గుతుండటం మరో ఆందోళనకర అంశంగా మారింది. కాంక్రీట్ నిర్మాణాలు పెరగడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశాలు తగ్గుతున్నాయి. దీంతో బోర్లు, ఇతర స్థానిక నీటి వనరులపై ఆధారపడే ప్రాంతాల్లోనూ నీటి లభ్యత సమస్యగా మారుతోంది. సింగూరు సహా ప్రస్తుత వనరులపై మాత్రమే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఏర్పడుతోంది.

### దీర్ఘకాలిక ప్రణాళికలే పరిష్కారం

2030 తర్వాత పెరగనున్న నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం, జలమండలి ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికలు రూపొందించాల్సి ఉంది. కృష్ణా, గోదావరి నదుల నుంచి అదనపు నీటి కేటాయింపుల సాధనతో పాటు వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సరఫరా వ్యవస్థలో లీకేజీల నియంత్రణ వంటి చర్యలు చేపట్టాలి. పెరుగుతున్న నగర అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాలిక నీటి నిర్వహణ విధానాన్ని అమలు చేస్తేనే భవిష్యత్తులో హైదరాబాద్ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా సాధ్యమవుతుంది.

## ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తారా?



-మొదటిపేజీ తరువాయి

గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుకు బదులుగా ప్రతిపక్షంపై బురద చల్లడం ఏమిటని నిలదీశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు.. నీటి హక్కులపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సీఎం సమాధానం చెప్పడం లేదని ఆరోపించారు. 'నీళ్లెత్తవయ్యా రేవంత్ అంటే మాపై దుమ్మెత్తి పోస్తున్నారు. నీటి సమస్యను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నారు. మోకాలికి బోడిగుండుకు ముడిపెట్టే అతితెలివి ప్రదర్శిస్తున్నారు. నిందలు వేసినంత మాత్రాన అవి నిజాలు కావు. గొంతు పెంచి మాట్లాడినంత మాత్రాన అబద్ధాలు నిజాలు కావు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. తప్పుడు మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు' అని వ్యాఖ్యానించారు.

### తెలంగాణ ఉద్యమాన్ని అవమానించేలా వ్యాఖ్యలు

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని తప్పుబట్టే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర ప్రయోజనాలు, నీటి వాటాలు, ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ నేతలు ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ గురిపెట్టడమే సరైనదన్నట్లుగా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. ఉద్యమ సమయంలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు.

### పాలమూరు ప్రాజెక్టులపై లెక్కలివ్వాలి

పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ హయాంలో పాలమూరు ప్రాజెక్టుల కోసం సుమారు రూ.30 వేల కోట్లు ఖర్చు చేశామని, ఒక్క పాలమూరు జిల్లాలోనే 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా ఎన్ని ఎకరాలకు నీరు అందించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం లక్ష ఎకరాలకైనా అదనంగా సాగునీరు అందించారా? అని ప్రశ్నించారు.

### సొంత జిల్లాకే అన్యాయం చేశారని ఆరోపణ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సొంత జిల్లా పాలమూరుకు అన్యాయం చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. పాలమూరు ప్రాంతంలో గతంలో వలసలు, కరువు పరిస్థితులకు కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల విధానాలే కారణమని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించి ఆయకట్టు పెంచామని వివరించారు.

### మెదక్ ఆయకట్టుకు కేసీఆర్ పోరాటమే కారణం

మెదక్ జిల్లాకు సాగునీటి ఆయకట్టు అందుబాటులోకి రావడంలో కేసీఆర్ చేసిన కృషి కీలకమని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను చేపట్టిందని చెప్పారు. నీటి హక్కుల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

### నీటి హక్కులపై సమాధానం చెప్పాలి

తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలు, పెండింగ్ ప్రాజెక్టులు, ఆయకట్టు విస్తరణపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నీటి సమస్యలపై ప్రతిపక్షం ప్రశ్నలు లేవనెత్తితే వాటికి వాస్తవాలతో సమాధానం చెప్పాలని సూచించారు. రాజకీయ విమర్శలతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టించలేరని వ్యాఖ్యానించారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కాగా, నీటి వాటాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రధాన చర్చనీయాంశంగా మారింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి.

## కోటి మంది మహిళలకు పండుగ కానుక!

-మొదటిపేజీ తరువాయి



రెండు రకాలుగా తయారు చేయించారు. ఇందులో 6.30 మీటర్ల పొడవుతో 95 లక్షల పాలిస్టర్ చీరలు, 9 మీటర్ల పొడవుతో 5 లక్షల పాలీ-కాటన్ చీరలు ఉన్నాయి. ఆధునిక డిజైన్లతో పాటు సంప్రదాయ పద్ధతిలో ధరించేందుకు అనువుగా వీటిని రూపొందించారు. మొత్తం కోటి చీరలను రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు అందించనున్నారు.

### గ్రామీణ మహిళలకు 65 లక్షలు

ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన 65 లక్షల మంది మహిళలు, పట్టణ ప్రాంతాలకు చెందిన 35 లక్షల మంది మహిళలు లబ్ధి పొందనున్నారు. రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు కలిగిన కుటుంబాల్లో 18 ఏళ్ల నిండిన మహిళలు ఈ పథకానికి అర్హులు. అర్హులైన మహిళలందరికీ చీరలు అందేలా ప్రభుత్వం పంపిణీ ప్రణాళికను సిద్ధం చేసింది.

### నేత కార్మికులకు చేతినిండా పని

మహిళలకు చీరలు అందించడంతో పాటు రాష్ట్రంలోని చేనేత, వస్త్ర పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన నేత కార్మికులతో చీరలను తయారు చేయించారు. ముఖ్యంగా సిరిసిల్ల ప్రాంత నేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక వస్త్ర తయారీ రంగానికి చేయూతనివ్వడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

### వార్డుల వారీగా పంపిణీ

చీరల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామాలు, పట్టణాల్లో వార్డుల వారీగా నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్లు, జిల్లాల ఇన్‌చార్జి మంత్రుల పర్యవేక్షణలో సెర్ప్ సిబ్బంది ఈ ప్రక్రియను చేపడతారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. పంపిణీలో ఎలాంటి గందరగోళం లేకుండా లబ్ధిదారులను ముందుగానే గుర్తించి ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఆధార్, రేషన్ కార్డుతో చీర

అర్హులైన మహిళలు తమ ఆహార భద్రత కార్డు, ఆధార్ వివరాలను పంపిణీ కేంద్రాల్లో చూపించి చీరలను పొందవచ్చు. పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక మొబైల్ యాప్‌ను వినియోగించనుంది. లబ్ధిదారుల వివరాలను యాప్‌లో నమోదు చేసిన తర్వాత చీరలను అందజేస్తారు. దీనివల్ల పంపిణీ వివరాలను పర్యవేక్షించడంతో పాటు అర్హులకే చీరలు అందేలా చర్యలు తీసుకోనున్నారు.

### మహిళలకు కానుక.. చేనేతకు ప్రోత్సాహం

ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా ఒకవైపు మహిళలకు ప్రభుత్వం కానుక అందిస్తుండగా, మరోవైపు స్థానిక నేత కార్మికులకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తోంది. ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా కొనసాగనుంది.

# అత్తకు తలకొరివి పెట్టిన కోడలు..

- మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం
- కుమారుడి స్థానంలో నిలిచి అంత్యక్రియలు నిర్వహించిన కోడలు.. జన్నారంలో అందరి ప్రశంసలు



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు నవంబర్ 24 2026:** సాధారణంగా కుటుంబంలో పెద్దలు మరణిస్తే కుమారులు లేదా ఇతర కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించడం సంప్రదాయం. అయితే రక్తసంబంధం కంటే మానవత్వం, ఆప్యాయత, బాధ్యత గొప్పవని నిరూపించారు ఏన్కూరు మండలం జన్నారం గ్రామానికి చెందిన గోంగూర కౌసల్య. కన్నతల్లిలా చూసుకున్న అత్త మరణించడంతో కుమారుడి స్థానంలో నిలిచి స్వయంగా తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.జన్నారం గ్రామానికి చెందిన గోంగూర సావిత్రమ్మ (80) వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. మంగళవారం ఉదయం నిర్వహించిన అంత్యక్రియల్లో ఆమె కోడలు కౌసల్య స్వయంగా ముందుకు వచ్చి తలకొరివి పెట్టి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.సావిత్రమ్మ భర్త నారాయణ చాలా సంవత్సరాల క్రితమే మృతి చెందగా, వారికి వెంకటేశ్వర్లు అనే ఒక్కగానొక్క కుమారుడు ఉండేవాడు. అయితే 2010లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేశ్వర్లు మృతి చెందడంతో కుటుంబానికి తీరని లోటు ఏర్పడింది. అప్పటి నుంచి కౌసల్యనే అత్తకు తోడుగా ఉంటూ, ఆమెకు అవసరమైన సేవలు చేస్తూ కంటికి రెప్పలా కాపాడుకున్నారు. సావిత్రమ్మకు ఇద్దరు మనవరాళ్లు, ఒక మనవడు ఉన్నారు. అయితే మనవడి భార్య గర్భవతిగా ఉండటంతో కుటుంబ సంప్రదాయం ప్రకారం అతను అంత్యక్రియల్లో తలకొరివి పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎలాంటి సంకోచం లేకుండా కౌసల్య ముందుకొచ్చి కుమారుడి స్థానంలో నిలబడి అత్తకు అంత్యక్రియలు నిర్వహించారు. అత్త పట్ల ఆమె చూపిన ప్రేమ, ఆప్యాయత, చివరి వరకు నిర్వర్తించిన కుటుంబ బాధ్యత గ్రామస్తులను కదిలించాయి. కన్నతల్లి కాకపోయినా తల్లిగా ఆదరించిన అత్తకు, కన్నకూతురిలా సేవలందించి చివరి వీడ్కోలు పలికిన కోడలు కౌసల్యను గ్రామస్తులు, బంధువులు అభినందిస్తున్నారు. బంధాలకు రక్తసంబంధమే ప్రామాణికం కాదని, ప్రేమాభిమానాలు, మానవత్వమే అసలైన బంధమని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

# ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసాలి

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- అర్హులైన కుటుంబాలు నమోదు చేసుకోవాలి
- బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి పిలుపు



**సికె.న్యూస్.బోథ్:**రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బోథ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి కోరారు.

కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకాల మరణం చెందితే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 18 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన కుటుంబంలోని ఒక సంపాదించే వ్యక్తికి ఈ బీమా వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు.

అర్హులైన వారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, నామినీ వివరాలతో గ్రామపంచాయతీ కార్యాలయం లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక నమోదు కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. నమోదు సమయంలో వివరాలను సరిచూసుకుని, ప్రక్రియ పూర్తయిన తర్వాత రసీదు లేదా నమోదు గుర్తింపు సంఖ్య తీసుకోవాలని తెలిపారు.బోథ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అర్హత ఉన్న ఏ కుటుంబమూ పథకానికి దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలవడమే ప్రజాపాలన లక్ష్యమని, సంక్షేమాన్ని కేవలం హామీలకే పరిమితం చేయకుండా ప్రజల జీవితాలకు భద్రత కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అచ్యుతానంద్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్



**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ పీఏసీ సమావేశంలో చర్చించి, ప్రతిపాదించిన పలు కీలక అంశాలను ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లి, వాటిపై సమగ్రంగా చర్చించారు.ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ప్రజలకు మరింత చేరువ కావడం, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు.అదేవిధంగా, ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కావడంతో పాటు అధిక సంఖ్యలో ఆదివాసీ, గిరిజన ప్రజలు నివసిస్తున్న నేపథ్యంలో, జిల్లాలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఆదిలాబాద్ జిల్లాకు అదనంగా ఇళ్లను కేటాయించాలని డాక్టర్ నరేష్ జాదవ్ గారు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.జిల్లాలోని నిరుపేద కుటుంబాలు, గిరిజన ప్రాంతాల ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆదిలాబాద్ జిల్లాకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.అలాగే, జిల్లా పీఏసీ సమావేశంలో చర్చించిన ఇతర ప్రజా సమస్యలు, పార్టీ సంస్థాగత బలోపేతానికి సంబంధించిన అంశాలను కూడా పీసీసీ అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి రాష్ట్ర పార్టీ నాయకత్వం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పీఏసీ (పొలిటికల్ అఫైర్స్ కమిటీ) సభ్యులు పాల్గొన్నారు.

# నీటిని అమ్ముకోవడం నాకు ఎలాంటి సంబంధం లేదు

- నేను గ్రామ ప్రజల కోసం, గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్నాను
- నన్ను టార్గెట్ చేసి కక్షపూరితంగా వీడియోలతో వైరల్ చేస్తున్నారు

ఇంటి నిర్మాణానికి గ్రామపంచాయతీ ట్యాంకర్ తో నీళ్లు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలపై మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు ఘాటుగా స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణలను పూర్తిగా ఖండించారు.

తనకు ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని సర్పంచ్ శ్రీరాములు స్పష్టం చేశారు. నీటిని అమ్ముకోవడం తనకు సంబంధం లేదని, ట్యాంకర్ ఎవరు పంపించారో, ఎవరి కోసం వెళ్లిందో తనకు అసలు తెలియదని అన్నారు.

నా మీద కక్షపూరితంగానే ఉప సర్పంచ్ రాములు కావాలనే వీడియోలు తీసి, నా పేరు పెట్టి బద్నాం చేస్తున్నారని ఆరోపించారు. తాను గ్రామ అభివృద్ధి కోసమే పని చేస్తున్నానని, గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే తపనతోనే రోజూ కష్టపడుతున్నానని తెలిపారు. ఇలా లేనిపోని ఆరోపణలు చేయడంతో తాను మానసికంగా చాలా బాధపడుతున్నానని చెప్పారు.

ఫొటోక్యాప్షన్ ఇవ్వండి – బోకుల శ్రీరాములు, సర్పంచ్, మక్తగూడ :

"నీటిని అమ్ముకోవడం నాకు సంబంధం లేదు. ట్యాంకర్ ఎవరు పంపించారో, ఎవరి కోసం వెళ్లిందో నాకు అసలు తెలియదు. నా మీద కక్షపూరితంగానే ఉప సర్పంచ్ రాములు కావాలనే వీడియోలు తీసి నా పేరు పెట్టి బద్నాం చేస్తున్నారు. నేను గ్రామ అభివృద్ధి కోసమే పని చేస్తున్నా. ఇలా లేనిపోని ఆరోపణలు చేయడంతో నేను మానసికంగా చాలా బాధపడుతున్నాను."

ఎం – 2 :

అంతేకాకుండా నా మీద వార్తలు రావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాను బదనాం అయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమాచారం లేకుండా ఇలా మీడియాకు ఇవ్వడంతో తాను తీవ్ర మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నానని, తన కుటుంబ సభ్యులు కూడా ఎంతో బాధపడుతున్నారని తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా తన పేరును బద్నాం చేయడం సరికాదని, తాను ఏ తప్పు చేయలేదని, తనను కావాలనే టార్గెట్ చేస్తున్నారని అన్నారు.

తాను ఎప్పుడూ గ్రామస్తుల కోసమే పని చేశానని, తాగునీటి సమస్య తీర్చడానికి ఎన్నో ప్రయత్నాలు చేశానని సర్పంచ్ గుర్తు చేశారు. కొందరు తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు

# కార్తీక పౌర్ణమి సందర్భంగా త్రివేణి సంగమేశ్వర స్వామి క్షేత్రంలో వైభవంగా శివలింగేశ్వర మహోత్సవం

**వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన పుణ్యక్షేత్రం -- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి**













**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 24:**యాదాద్రి భువనగిరి జిల్లా ముదిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రివేణి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివలింగేశ్వర మహోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంఘం గ్రామ సర్పంచ్ తాడూరు లలిత లింగస్వామి, మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి కృష్ణ, మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ అభివృద్ధి ప్రదాత జంగారెడ్డి, యువ నాయకులు మంద నరసింహ, కందుల తానేష్ గౌడ్, మురళీధర్ రెడ్డి, మల్లేశం, ఆలయ కమిటీ సభ్యులు, యువకుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే ఈసారి గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో రాకపోకలకు, రవాణా సౌకర్యాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని పలువురు భక్తులు మీడియా ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించారు.

క్షేత్ర అభివృద్ధికి ఎండోమెంట్ శాఖ చర్యలు తీసుకోవాలి

త్రివేణి సంగమేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి ప్రతిఏటా కార్తీక పౌర్ణమి సందర్భంగా వేలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో ఆలయాన్ని ఎండోమెంట్ శాఖ పరిధిలోకి తీసుకుని మరింత అభివృద్ధి చేయాలని గ్రామ నాయకులు, భక్తులు కోరారు. ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మించాలని, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, రవాణా తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

రాబోయే సంవత్సరాల్లో జరిగే మహోత్సవాలకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మండల అధికారులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సంఘం గ్రామ నాయకులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు. త్రివేణి సంగమేశ్వర స్వామి క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా త్రివేణి సంగమేశ్వర స్వామి క్షేత్రంలో వైభవంగా శివలింగేశ్వర మహోత్సవం

- వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన పుణ్యక్షేత్రం -- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి
- ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు । నవంబర్ 24:**యాదాద్రి భువనగిరి జిల్లా ముదిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రివేణి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివలింగేశ్వర మహోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ త్రివేణి సంగమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందారు.సంఘం గ్రామ సర్పంచ్ తాడూరు లలిత లింగస్వామి, మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి కృష్ణ, మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ అభివృద్ధి ప్రదాత జంగారెడ్డి, యువ నాయకులు మంద నరసింహ, మురళీధర్ రెడ్డి, మల్లేశం, ఆలయ కమిటీ సభ్యులు, యువకుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో ముద్రించిన నోట్లను అసలు కరెన్సీగా నమ్మిస్తూ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు.

- ఆరుగురిపై కేసు నమోదు.. నలుగురు నిందితులు అరెస్ట్.
- 99 కట్టల చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోట్లు, 100 నకిలీ బంగారు నాణేలు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం.
- నిందితులపై ఆదిలాబాద్, హైదరాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలలో వివిధ రకాల నేరాల కేసుల నమోదు.
- ఇప్పటికే మరో కేసులో ఇద్దరు ప్రధాన నిందితులు అరెస్టు.
- పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



సికె.న్యూస్.ప్రతినిధి.ఆదిలాబాద్

అసలైన కరెన్సీ నోట్లకు బదులుగా చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో, ఇతర పేర్లతో కొనుగోలు చేసిన నోట్లను నకిలీ నోట్లు కావాలనుకునే వారికి అందిస్తూ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి మొత్తం రూ 40 లక్షల పై చిలుకు విలువ గల 99 కట్టల చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోట్లు,100 నకిలీ బంగారు నాణేలను, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు ప్రధాన నిందితులు ఇప్పటికే వేరే కేసులో అరెస్టయి ఉన్నారు.

**కేసు వివరాలు:**

మంచిర్యాల జిల్లాకు చెందిన పత్తి రాములు అనే వ్యక్తికి 2023 నవంబర్ నెలలో అత్రం పరశురామ్ పరిచయమయ్యాడు. ఈ పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న పరశురామ్ పూజలు, మంత్రతంత్రాల ద్వారా డబ్బులను రెట్టింపు చేయవచ్చని బాధితుడిని నమ్మించాడు. రూ.6.50 లక్షలు ఇస్తే పూజలు చేసి రూ.13 లక్షలు తిరిగి ఇస్తానని ఆశ చూపించాడు.

అతని మాటలు నమ్మిన బాధితుడు 10.11.2023న షాంపూర్ గ్రామ శివారులో పరశురామ్‌కు రూ.6.50 లక్షలు అందజేశాడు. అనంతరం పరశురామ్ ఒక పొలం వద్దకు తీసుకెళ్లి సుమారు 15 నిమిషాల పాటు పూజలు చేసి, డబ్బులు రెట్టింపు అయ్యాయని చెబుతూ ఒక బ్యాగును అందజేసి పది రోజుల తర్వాత తెరవాలని సూచించాడు.

పది రోజుల తర్వాత బ్యాగును తెరిచి చూడగా అందులో అసలైన కరెన్సీకి బదులుగా చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో ముద్రించిన నోట్లు, తెల్ల కాగితాలు కనిపించాయి. దీంతో బాధితుడు మోసపోయినట్లు గుర్తించి పరశురామ్‌ను సంప్రదించగా, ఇంట్లో దోషం ఉందని, మరోసారి పూజలు చేయాలని నమ్మించాడు. అనంతరం ఇంటి శుద్ధి పూజల పేరుతో రూ.50 వేలు, ఇప్పటివరకు ఇచ్చిన డబ్బులు రెట్టింపు అవుతాయని చెప్పి మరో రూ.లక్ష తీసుకున్నాడు. ఇలా మొత్తం రూ.8 లక్షలు తీసుకొని బాధితుడిని మోసం చేశాడు.

ఈ ఘటనపై బాధితుడు 22.11.2026న ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు క్రైమ్ నంబర్ 433/2026, సెక్షన్ 420 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**నిందితుల మోసపూరిత విధానం:**

ప్రధాన నిందితులైన అత్రం పరశురామ్, మండలి బక్కన్నలు పూజలు, మంత్రతంత్రాల పేరుతో ప్రజలను నమ్మించి డబ్బులు వసూలు చేస్తుండగా, వారికి సహకరిస్తున్న మరో నలుగురు నిందితులు చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో, ఇతర పేర్లతో ఉన్న నోట్లను కొనుగోలు చేసి మార్కెట్లో, సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

అసలైన కరెన్సీ నోట్ల కట్టలుగా నమ్మించేందుకు పైన, కింద అసలైన కరెన్సీ నోట్లను ఉంచి, మధ్యలో చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో ముద్రించిన నోట్ల కట్టలను అమర్చి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. ఈ విధంగా ప్రధాన నిందితుడు పరశురామ్‌కు సహకరిస్తూ మిగిలిన నలుగురు నిందితులు మోసాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది.

**ఈరోజు అరెస్టయిన నిందితుల వివరాలు:**

1. ఎంబడి మల్లేష్ (36), ం/శీ నర్సయ్య, చెన్నూరు గ్రామం, దస్తూరాబాద్ మండలం, నిర్మల్ జిల్లా.
2. చీటి తరుణ్ (24), ం/శీ లూకయ్య, మదర్ థెరిస్సా కాలనీ, జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా.
3. జమల్‌పూర్ సాయి కృష్ణ ఏ సాయి (25), ం/శీ సత్తయ్య, శ్రీలంక కాలనీ, పొన్కల్ గ్రామం, జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా.
4. పేంద్రం సురేష్ (39), ం/శీ కిషన్, వరద బాధితుల కాలనీ, జన్నారం గ్రామం, మంచిర్యాల జిల్లా.

పైన తెలియజేసిన నిధులపై ఆదిలాబాద్ నిర్మల్ నిజామాబాద్ హైదరాబాద్ జిల్లాలలో పలు కేసులో నమోదు అయినట్లు తెలిపారు. జిల్లాలో పలు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నిందితులపై వివిధ జిల్లాలలో ఒక్కొక్కరిపై మూడు కేసులు ఉన్నట్లు తెలిపారు. వీరి బాధితులు 40 సంఖ్యలో ఉండవచ్చని నిర్ధ్యంగా బాధితులు జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారికి తగిన న్యాయం చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సూచించారు.

ఇప్పటికే మరో కేసులో అరెస్టయిన ప్రధాన నిందితులు:

1. అత్రం పరశురామ్ (40), ం/శీ పైకు, గిన్నెర గ్రామం, ఇంద్రవెల్లి మండలం.
2. మండలి బక్కన్న (47), ం/శీ ఇంద్రయ్య, శాంతినగర్ కాలనీ, ఇంద్రవెల్లి గ్రామం, ఇంద్రవెల్లి మండలం.

పై ఇద్దరు ప్రధాన నిందితులు ఇప్పటికే సోమవారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మరో కేసులో అరెస్టయి ఉన్నారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

- రూ.500 ముఖ విలువతో చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో ముద్రించిన నోట్ల 34 కట్టలు.
- రూ.100 ముఖ విలువతో ముద్రించిన నోట్ల 55 కట్టలు.
- రూ.2,000 ముఖ విలువతో ముద్రించిన నోట్ల 10 కట్టలు.
- మొత్తం 99 కట్టల చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోట్లు.
- మూడు సెల్‌ఫోన్లు.
- 100 నకిలీ బంగారు నాణేలు.

స్వాధీనం చేసుకున్న చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో ఉన్న నకిలీ నోట్ల విలువ దాదాపు 40 లక్షల పైచిలుకు ఉండొచ్చని అంచనా వేశారు.

ప్రజలకు పోలీసుల సూచన:

మంత్రతంత్రాలు, పూజల పేరుతో డబ్బులు రెట్టింపు చేస్తామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దు. తక్కువ సమయంలో అధిక మొత్తంలో డబ్బులు వస్తాయనే ఆశతో ఇలాంటి మోసగాళ్లకు డబ్బులు ఇచ్చి నష్టపోవద్దు. ముఖ్యంగా కరెన్సీ నోట్ల కట్టలను స్వీకరించే సమయంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలి. అసలైన నోట్లతో పాటు ఇతర పేర్లతో ముద్రించిన నోట్లను కలిపి కట్టలుగా తయారుచేసి మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి మోసాల సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని జిల్లా పోలీసులు సూచిస్తున్నారు.

## గురునానక్ 557వ జయంతి వేడుకలు,భక్తులకు అన్నదానం,

ఆలయంలో ప్రత్యేక పూజలు,



సీ కే న్యూస్ చేగుంట /రామాయంపేటలోని ఎన్ హెచ్ 44 వద్ద, సిక్కు మత గురువు, సత్యం, శాంతి, సేవాభావానికి ప్రతీక అయిన శ్రీ గురునానక్ దేవ్ జీ 557వ జయంతి వేడుకలను చేగుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో గురునానక్‌కు ప్రార్థనలు చేశారు. ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గురునానక్ బోధించిన సమానత్వం, సోదరభావం, మానవసేవ వంటి సందేశాలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను భక్తి వాతావరణంలో ఆనందోత్సాహాలతో నిర్వహించారు.ఈ కార్యక్రమం లొ గురువేందర్ సింగ్, జస్బీర్ సింగ్, సుప్రీత్ సింగ్, అర్జిత్ సింగ్, సద్నాన్ సింగ్, అర్జున్ సింగ్, బాబు సింగ్,భక్తులు తదితరులు పాల్గొన్నారుడ

## భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం

మృత్యుంజయ స్వామి ఆలయంలో దీపాల వెలుగులు



మధిర నవంబర్ 24(సికె న్యూస్)కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మధిర పట్టణంలోని మృత్యుంజయ స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తూ శివనామస్మరణతో ప్రత్యేక పూజలునిర్వహించారు. కార్తీకమాసంలో అత్యంత పవిత్రమైన రోజుగా భావించే కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు దీపారాధన చేసి స్వామివారిని దర్శించుకున్నారు. దీపాల వెలుగులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు కలగాలని ప్రార్థించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించాయి.

## భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శుల నియామకం..



మధిర నవంబర్ 24(సికె న్యూస్ ) భారతీయ జనతా పార్టీ మండల సంస్థాగత నిర్మాణంలో భాగంగా మధిర మండల బిజెపి ప్రధాన కార్యదర్శులుగా మండలంలోని ఖమ్మంపాడు గ్రామానికి చెందిన దొండపాటి రవి , సిరిపురం గ్రామానికి చెందిన పోతగాని గోపి కృష్ణ లనునియమించినట్లు బిజెపి మధిర మండల అధ్యక్షులు గద్దం శ్రీహరి చౌదరి తెలియజేశారు..

రాష్ట్ర పార్టీ ఆదేశాలతో జిల్లా పార్టీ సూచనతో పార్టీ బలోపేతానికి సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలియజేశారు..

నూతనంగా నియమితులైన ప్రధాన కార్యదర్శిలకు మండల పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు..

## మధుర నియోజకవర్గ గ్రామ ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు



మధిర నవంబర్ 24(సికె న్యూస్)దీపాల వెలుగుల్లో దైవత్వం.. దీపారాధనలో ఆధ్యాత్మిక తత్వం..శివనామ స్మరణలో ముక్తి మార్గం.. హరి, హరాదులకు ప్రీతికరమైన పర్వదినం..ఆ పరమశివుని అనుగ్రహంతో ప్రజలందరికీ సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకుంటూ మధిర పట్టణ, మండల ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు.

పారుపల్లి విజయ్ కుమార్

మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

తలుపుల వెంకటేశ్వర్లుమధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

## ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన కంప్యూటర్లను తిరిగి ఇవ్వడం లో నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్య అధికారి నిర్లక్ష్యం:



నవంబర్ (24) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.వారితోపాటు డీఈఓ ఎంఈఓ నిర్లక్ష్యం పూర్తిగా ఉంది నారాయణఖేడ్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్స్ అనంసాగర్ చాప్టర్ నారాయణఖేడ్ గవర్నమెంట్ హై స్కూల్ గర్ల్స్ హై స్కూల్ రాకల్ సంబంధించిన కంప్యూటర్ వెంటనే పంపించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు

గత వేసవిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "కంటి పరీక్షల" కార్యక్రమానికి సమాచార సేకరణ నిమిత్తం కంప్యూటర్లు అవసరం ఉందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అని చెప్పి నారాయణఖేడ్ ప్రాంతంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యంగా అనంతసాగర్, చాప్ట, ర్యాకల్ తదితర ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గల కంప్యూటర్లను ఏరియా హాస్పిటల్ అధికారులు వారి తరపున చందన కంటి ఆసుపత్రి డాక్టర్ చందన లక్ష్మణ్ గారు తీసుకోవడం జరిగింది. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత అనగా వేసవి సెలవుల అనంతరం తిరిగి ఇస్తామని చెప్పి ఇంతవరకు గత 8 నెలలు గడిసిన కూడా తిరిగి ఇవ్వడం లేదు. తిరిగి ఇవ్వమని పలుమార్లు అడిగిన అధికారులు నిర్లక్ష్యం సమాధానం చెబుతూ సమావేశం కలెక్టర్ ఆర్డర్స్ తీసుకురావాలి అని ఏదో ఒకటి చెప్పి ఇవ్వడం లేదు. అదేవిధంగా గౌరవ ఎంఈఓ గారికి సంప్రదించగా వారు కూడా గతంలో హాస్పిటల్ అవసరానికి ఇవ్వమని చెప్పి నేడు తిరిగి తీసుకోవడంలో నిర్లక్ష్యం సమాధానం చెప్పడం జరుగుతుంది. ప్రభుత్వం పాఠశాలలో వివిధ డిజిటల్ కార్యక్రమాలు ఐటీసీ , ఖాన్ అకాడమీ లాంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇవన్నీ కార్యక్రమాలు నిర్వహించాలంటే కంప్యూటర్లు అత్యవసరం కావున ఉన్నతాధికారులు చొరవ తీసుకొని తిరిగి ఇప్పించి విద్యార్థులకు డిజిటల్ బోధనలో సహకరించగలరని మనవి.

## మధిర స్విమ్మర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పల్లబోతుల వారి 38 వ పెళ్లిరోజు వేడుకలు



మధిర నవంబర్ 24(సికె న్యూస్)మధిర స్విమ్మర్స్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు మధిర శివాలయం వద్ద( ఏరు వద్ద ) పల్ల బోతుల ప్రసాద్ రావు రాజ్యలక్ష్మిల38 వివాహ వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగంపల్లి అప్పారావు ఎరమల కోటారెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ నగరపట్నానికి అందరికీ సుపరిచితులని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ గా అమ్మవారి గుడిని అధునాతనంగా తీర్చిదిద్ది కొత్త వన్నె తెచ్చారు.మధిర సేవా సమితి అధ్యక్షులుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనసులో సేవలో ముందున్నారు. ప్రెస్ ప్రముఖులుగా మాజీ రామాలయ చైర్మన్గా వివిధ హోదాల్లో అనేక రకాల సేవలు అందించిన వీరి వైవాహిక జీవితం ఆనందంతో అన్యోన్యతతో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ సంతోషంగా గడపాలని మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ తరపున ఉపాధ్యాయ సంఘాల తరపున సేవాసమితి తరపున శుభాకాంక్షలు అందజేశారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్విమ్మింగ్ మిత్రులు జంగా శ్రీనివాస్ రెడ్డి వెలివేల శ్రీధర్ చల్ల సత్యనారాయణ శీలం శ్రీనివాసరెడ్డి కొలగాని ప్రసాదరావు కళ్యాణపు పున్నయ్య ఇన్ స్టైల్ రాము ఏలూరు దుర్గాప్రసాద్ మార్తా శ్రీనివాసరావు వేముల నవీన్ మేడ గోపీనాథ్ మునగాల తిరుపతిరెడ్డి షేక్ జానీ కలర్స్ పాషా శాఖమూడి బ్రహ్మయ్య ఫైర్ పిచ్చిరెడ్డి వాసంశెట్టి జనార్దన్ రావు కొత్తూరు నరసింహారావు వందనపు శ్రీనివాసరావు జనగాం వెంకన్న ఎం ప్రసాద్ స్వామి కోలా ప్రసాద్ చలువాది వరుణ్ ఒట్టే సైదులు లింగాల శ్రీనివాసరావు నంబూరి మురళి జూనియర్ బన్నీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ బిడ్డకు జాతీయ స్థాయి ఫెలోషిప్



నేషనల్ ఫెలోషిప్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ సాధించిన బానోతు బాలాజీ

మహబూబాబాద్: గంగారం మండలం తిరుమలగండి గ్రామానికి చెందిన బానోతు బాలాజీ జాతీయ స్థాయిలో నేషనల్ ఫెలోషిప్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎన్ఎఫ్ఎస్టీ) సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు.

యూజీసీ నెట్, టీజీ సెట్ అర్హత సాధించిన బాలాజీ ప్రస్తుతం కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో సోషియాలజీ విభాగంలో పీహెచ్‌డీ స్కాలర్‌గా పరిశోధన చేస్తున్నారు.పరిశోధన గైడ్ ప్రొఫెసర్ సురేపల్లి సుజాత సహకారంతో ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకోగా, యూజీసీ నెట్ మరియు పీజీలో 66.98 శాతం సగటు మార్కులతో ఈ జాతీయ ఫెలోషిప్ దక్కింది.తల్లిదండ్రులు బానోతు ఉమ్లా, సోంలిల ప్రోత్సాహంతో పట్టుదలతో చదివి ముందుకు సాగుతున్న బాలాజీకి ఈ ఫెలోషిప్ రావడం పట్ల పుట్టాలభూపతి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఏజెన్సీ గ్రామానికి చెందిన లంబాడీ విద్యార్థి జాతీయ స్థాయి ఫెలోషిప్ సాధించడం గర్వకారణమని పేర్కొంటూ బాలాజీని ప్రత్యేకంగా గ్రామస్తులు అభినందించారు.

## ప్రమాదవ భవిష్యత్తు విద్యుత్ షాక్ తగిలి హార్వెస్టర్ దగ్ధం,



(సీ కే న్యూస్)చేగుంట: చేగుంట మండలం పులిమామిడి కిష్టాపూర్ గ్రామ పరిధిలో విద్యుత్ వైర్లు తగలడంతో హార్వెస్టర్ దగ్ధమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది వివరాల ప్రకారం, వరి కోయడంలో హార్వెస్టర్ డ్రైవర్ మహేష్ నడుపుతున్న సమయంలో విద్యుత్ వైర్లు హార్వెస్టర్ తగలడంతో మంటలు చెలరేగి హార్వెస్టర్ దగ్ధమైనది . ఈ హార్వెస్టర్ యజమాని ఎల్లారెడ్డిగా తెలిసింది.ఈ ఘటనతో రైతులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## టీపీసీసీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

ఏఐపీసీ బలోపేతం, సంస్థాగత విస్తరణపై కీలక చర్చలు



సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి:తెలంగాణ రాష్ట్ర నూతన ఇన్‌చార్జిగా నియమితులైన బి.ఎం. సందీప్ నాయకత్వంలో నిర్వహించిన టీపీసీసీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ సమావేశంలో రాష్ట్ర ఏఐపీసీ అధ్యక్షుడు, వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ూ×ూజ) సంస్థను బలోపేతం చేయడం, సంస్థాగత విస్తరణ, పార్టీ కార్యక్రమాల్లో ప్రొఫెషనల్స్ భాగస్వామ్యం, యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చించారు.

వివిధ వృత్తులకు చెందిన నిపుణులను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుసంధానం చేస్తూ, వారి నైపుణ్యాలు, ఆలోచనలు, అనుభవాలను ప్రజాసేవకు వినియోగించుకోవాల్సిన అవసరాన్ని సమావేశంలో వివరించారు.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏఐపీసీ కార్యకలాపాలను క్షేత్రస్థాయికి విస్తరించి, సంస్థను మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై అభిప్రాయాలను పంచుకున్నారు.రాబోయే రోజుల్లో ఏఐపీసీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి తెలిపారు.

## ఆగ్రిగోల్డ్ బాధితులారా అప్రమత్తం కండి ఖమ్మం నగర పోలీస్ శిక్షణ కేంద్రంలో బాండ్ల ధృవీకరణ....!

గడువు లోపే వివరాలు నమోదు చేసుకోండి. చింతకాని ఎస్సై జి నరేష్ సూచన...!




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని నవంబర్ 24..చింతకాని మండల పరిధిలో ఆగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్లు చేసి బాధితులుగా మిగిలిన వారు ఎవరైనా ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చింతకాని ఎస్సై జి. నరేష్ సూచించారు. బాధితులు తమ వద్ద ఉన్న ఆగ్రిగోల్డ్ బాండ్లను తీసుకొని ఖమ్మంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ధృవీకరణ కేంద్రానికి వెళ్లి వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు. ఖమ్మంలోని నగర పోలీస్ శిక్షణ కేంద్రం పాత పోలీస్ కమిషనర్ కార్యాలయం పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రం 25.11.2026 నుంచి 15.05. 2027 వరకు పనిచేస్తుందని వెల్లడించారు. చింతకాని మండలానికి చెందిన బాధితులు తమ అసలు బాండ్లతో పాటు ఆధార్ వంటి గుర్తింపు పత్రాలను వెంట తీసుకెళ్లి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే కేంద్రాన్ని సందర్శించి తమ వివరాలు నమోదు చేయించుకోవాలని ఎస్సై నరేష్ కోరారు.....

# రెడ్‌క్రాస్ సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలి



- గిరిజన గ్రామాల్లో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ.. రక్తదాన శిబిరం నిర్వహించాలి
- నషా ముక్త్ భారత్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి -- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:జిల్లాలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేసి, నిరుపేదలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర గవర్నర్ సూచనల మేరకు చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గిరిజన గ్రామాల్లో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. డిసెంబరులో ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించి, జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెడ్‌క్రాస్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి, రక్తదానం, ఆరోగ్య సేవలు, విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో యువత, ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు.

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్ల నమోదును విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక నమోదు కార్యక్రమంలో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలన్నారు.

14 నుంచి 18 ఏళ్ల వయస్సు గల పాఠశాల విద్యార్థులు జూనియర్ రెడ్‌క్రాస్‌లో, 18 నుంచి 30 ఏళ్ల యువత యూత్ రెడ్‌క్రాస్‌లో సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల విద్యార్థులు, యువత ఇఇఇ.తీవసఇతీశీంం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.

'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు, పోటీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, జనవరి 12, 2027న లోక్‌భవన్‌లో గవర్నర్‌తో జరిగే కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. విద్యార్థుల ఎంపిక బాధ్యతలను డీఈవో, డీఐఈవో, ప్రాంతీయ సంచాలకులు సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రచారం, రక్తదాన అవగాహన, ప్రథమ చికిత్స, విపత్తులపై సన్నద్ధత, పర్యావరణ పరిరక్షణ తదితర సేవా కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యాసంస్థలకు 'రెడ్‌క్రాస్ లోక్‌భవన్ స్వామి వివేకానంద యూత్ అవార్డ్స్--2026' అందించనున్నట్లు తెలిపారు. జనవరి 12న గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

రెడ్‌క్రాస్ పాత భవనానికి అవసరమైన మరమ్మతులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి కేటాయించిన స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలన్నారు. సంస్థ సేవలను మరింత బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ను రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, వైస్ చైర్మన్, కార్యవర్గ సభ్యులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.

ఈ సమావేశంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఆర్. క్రాంతి కుమార్, వైస్ చైర్మన్ మనోహర్, సభ్యులు కె. పార్థసారథి, సంజీవరావు, రాజు, రూపేష్ రెడ్డి, ఉషా విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినిరుపేదకి పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం...



పింఛన్ పత్రాల పంపిణీలో నాగిలిగొండ కాంగ్రెస్ నాయకులు ..

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నాగిలిగొండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ల పాత్రలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం గొప్ప వరం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరుతుందని అన్నారు. నాగిలిగొండ గ్రామంలో 60 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు చేయడం జరిగిందని, మండల వ్యాప్తంగా 1280 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం నూతన పింఛన్ల మంజూరు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిరుపేదలకు అందని పింఛన్లు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు చాట్ల రాజశేఖర్, మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి, జోనల్ ఇన్‌చార్జ్ పంది మురళి, కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిన్ని లక్ష్మయ్య, వార్డు సభ్యులు పామర్తి రామకృష్ణ, నాగరాజు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంది వీరభద్రం, ఎస్.కె. భాష, మార్కపుడి వెంకటి, అరికోట్ల బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం.



గట్టు నవంబర్24: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల మాచర్ల గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిజమైన అర్హులను గుర్తించడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మాచర్ల గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ బి. వజ్రమ తిమ్మప్ప నేతృత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సర్వేలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబాల పరిస్థితులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్నారు.

ముఖ్యంగా అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్ సరుకులు అందుతున్నాయా లేదా అనే అంశాలతో పాటు విద్యలో వెనుకబాటుతనం, నిర్బంధ వెట్టి చాకిరీ, కోర్టు కేసులు, ఆధార్ కార్డుల్లో సమస్యలు, కుటుంబ కలహాలు తదితర అంశాలపై సమగ్రంగా వివరాలు నమోదు చేయనున్నారు.సేకరించిన వివరాలను ఉన్నతాధికారులకు నివేదించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ సర్వే దోహదపడనుంది.ఈ సందర్భంగా సర్పంచ్ బి. వజ్రమ తిమ్మప్ప మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి కుటుంబానికి అధికారులు స్వయంగా వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా తమ కుటుంబానికి సంబంధించిన వాస్తవ వివరాలను అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రతి ఇంటికీ అధికారులు తప్పనిసరిగా చేరుకుని సర్వే నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఈ ఇంటింటి సర్వే ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల గ్రామ ఉపసర్పంచ్, గట్టు మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెద్దింటి సుదర్శన్, వార్డు సభ్యులు జి. రాజేష్, ఎండీ షేక్షావలి, మేకల రాజు, గద్వాల్ వీరేష్, సి. రాముడు తదితరులు పాల్గొన్నారు.

## 38వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మధిర నవంబర్ 24(సికె న్యూస్)ఆత్మీయులైన శ్రీ పల్లపోతు ప్రసాదరావు మరియు శ్రీమతి రాజ్యలక్ష్మి కు హృదయపూర్వక 38వ పెళ్లిరోజు శుభాకాంక్షలు. అన్యోన్యతకు ప్రతిరూపంగా, ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనంగా 38 వసంతాల వైవాహిక జీవితాన్ని ఆనందంగా పూర్తి చేసుకున్న మీ దంపతుల జీవితం మరెన్నో మధుర క్షణాలతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. మీ అనుబంధం ఇలాగే కలకాలం కొనసాగుతూ, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో మీ కుటుంబం ఎల్లప్పుడూ వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము.ద

## TSCPSEU బజార్హత్నూర్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



సికె.న్యూస్. బజార్హత్నూర్ బజార్హత్నూర్ :తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం(ూజూూజుఖ ) జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బజార్హత్నూర్ మండల నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీ-వంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులు గా సర్పే అమోల్,జనరల్ సెక్రటరీగా గొర్ల అనిల్ కుమార్, కోశాధికారిగా జయవర్ధన్ , సోషల్ మీడియా కన్వీనర్ గా అభిలాష్,కార్యదర్శులుగా పున్డలిక్, రాహుల్,ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం(ఓపీఎస్) సాధించేందుకు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చా-రు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలతో పాటు సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం సాధన ఉద్యమంలో ఐక్యంగా ముందుకు సాగాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు.

## భర్తను కోల్పోయిన మహిళకు రేషన్ కార్డులో అన్యాయం.. కంగ్టి ఎమ్మార్వోను వెంటనే సస్పెండ్ చేయాలి -- అనుముల తుకారం డిమాండ్



**నవంబర్ (24) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం జంగి బీ గ్రామానికి చెందిన మాధవరెడ్డి లలిత అనే మహిళ భర్త సంవత్సరం క్రితం మరణించగా, ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తోంది. అయితే ఇంటి యజమాని అనుమతి లేకుండా రేషన్ కార్డులో లలిత కుమారుడు పవన్ రెడ్డి పేరును తొలగించడంతో ఆమె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది.తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం కంగ్టి మండల కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని (బి ఎస్ పి) నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం ఆవేదన వ్యక్తం చేశారు.భర్తను కోల్పోయి ముగ్గురు పిల్లల బాధ్యతను మోస్తున్న మహిళకు ప్రభుత్వ కార్యాలయాల్లో న్యాయం దక్కకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి లలితకు న్యాయం చేయాలని, రేషన్ కార్డులో ఆమె పేరును పునరుద్ధరించి అర్హమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి సమస్యను నిర్లక్ష్యం చేసిన కంగ్టి మండల ఎమ్మార్వోపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యతారాహిత్యం నిర్ధారణ అయితే వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. అధికారులు ప్రజలకు భరోసా కావాలి కానీ అవినీతికి బాల్ పడకూడదు అని ఆయన హెచ్చరించారు

## మక్తగూడ నీటి వివాదంపై సర్పంచ్ బోకుల శ్రీరాములు వివరణ

- **నీటిని అమ్ముకోవడంతో నాకు ఎలాంటి సంబంధం లేదు.. నన్ను కావాలనే టార్గెట్ చేస్తున్నారు ఉప సర్పంచ్ ఎలగని రాములు**
- **గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాపై కక్షపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు -- సర్పంచ్ శ్రీరాములు**
- **మక్తగూడ గ్రామ పెద్దల సంక్షేమంలో విచారణ కోరిన గ్రామ సర్పంచ్ శ్రీరాములు**



**షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు, సి.కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 24 :**రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మక్తగూడ గ్రామపంచాయతీలో చోటుచేసుకున్న నీటి వివాదంపై గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు స్పందించారు. ఇంటి నిర్మాణానికి గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారంటూ తనపై వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. నీటిని అమ్ముకోవడంతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఈ వ్యవహారంలో తన ప్రమేయం లేదని, ట్యాంకర్‌ను ఎవరు పంపించారు, ఎక్కడికి పంపించారు అనే విషయాలు కూడా తనకు తెలియవని శ్రీరాములు పేర్కొన్నారు. కొందరు కావాలనే తనను లక్ష్యంగా చేసుకుని కక్షపూరితంగా వీడియోలు చిత్రీకరించి, తన పేరుతో వైరల్ చేస్తూ బద్నాం చేస్తున్నారని ఆరోపించారు.తాను ఎప్పుడూ గ్రామ ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసమే పనిచేస్తున్నానని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశానని, గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నానని చెప్పారు.

సరైన సమాచారం తెలుసుకోకుండా తనపై వార్తలు ప్రచారం చేయడం వల్ల తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రచారం కారణంగా తాను తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నానని, తన కుటుంబ సభ్యులు సైతం ఎంతో బాధపడుతున్నారని పేర్కొన్నారు.

తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని శ్రీరాములు విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండా తనను దోషిగా చిత్రీకరించడం సరికాదని, నీటి విక్రయాల వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని, కావాలనే తనను టార్గెట్ చేస్తున్నారని సర్పంచ్ బోకుల శ్రీరాములు స్పష్టం చేశారు.

## పత్తికొండలో ప్రజాస్వామ్యానికి విఘాతం

**వైయస్ఆర్‌సీపీ మద్దతుదారుడి నామినేషన్ పత్రాలు చించివేత**

**కర్నూలు జిల్లా: సి.కె న్యూస్ ప్రతినిధి**పత్తికొండ పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారుల సమక్షంలోనే వైయస్ఆర్‌సీపీ మద్దతుదారుడు జి. సోమశేఖర్ నామినేషన్ పత్రాలను టీడీపీ నాయకులు చించివేశారని వైయస్ఆర్‌సీపీ వర్గాలు ఆరోపించాయి. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రజాస్వామ్యానికి విఘాతమని పేర్కొన్నారు.

ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, పత్రాలను చించివేయడం వంటి చర్యలతో ఎన్నికల్లో గెలవాలని చూడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. ఘటనపై రిటర్నింగ్ అధికారిపై సంబంధిత ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నామినేషన్లు దాఖలు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కార్తీక పౌర్ణమి కానుకగా గ్రామాలకు వెలుగు నింపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ఫరూఖ్‌నగర్ మండలంలో 8 హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**పండుగ పర్వదినాన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు**

**షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సి కె న్యూస్ ప్రతినిధి**

**నవంబర్ 24:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఎనిమిది హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అదే విధంగా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు నిర్వహించారు.రాయికల్ గ్రామంలో మూడు, జోగమ్మగూడలో ఒకటి, రామేశ్వరం తండాలో ఒకటి, రామేశ్వరం గ్రామంలో మూడు హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.ప్రత్యేక పుణ్యక్షేత్రంగా పేరొందిన రామేశ్వరం దేవాలయ ప్రాంతంలో రహదారి సౌకర్యంతో పాటు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. వీటి ద్వారా భక్తులకు, గ్రామ ప్రజలకు రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు, రాకపోకలకు సౌకర్యం కలుగుతుందని అన్నారు.

మరోవైపు కార్తీక పౌర్ణమి పవిత్ర పర్వదినాన ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవాలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. గ్రామాలకు విద్యుత్ వెలుగులు అందించడంతో పాటు పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పించే కార్యక్రమాలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు విలేజ్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఈసీ ఆదేశాలు కాగితాలకే పరిమితం.. కూటమి అరాచకాలకు మాత్రం పూర్తి స్వేచ్ఛ!

**సి.కె న్యూస్ ప్రతినిధి**విజయవాడ:పంచాయతీ ఎన్నికల్లో కూటమి నేతల దౌర్జన్యాలు, బెదిరింపులు, వైయస్ఆర్‌సీపీ మద్దతుదారుల నామినేషన్ల తిరస్కరణలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు మాత్రం మాటలకే పరిమితమవుతున్నాయని వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. అరాచకాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకునే ధైర్యం ఎస్ఈసీకి ఉందా అని సూటిగా ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, ఎన్నికల కమిషన్ సూచనలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొంటూ, ఎన్నికల అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు.

వైయస్ఆర్‌సీపీ నేతలు మీడియాతో ఏమన్నారంటే..

– సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయకపోతే అధికారులపై చర్యలు తప్పవు

: మనోహర్‌రెడ్డి, వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అనేక ప్రాంతాల్లో వైయస్ఆర్‌సీపీ మద్దతుదారు అభ్యర్థులపై దాడులు, నామినేషన్ల తిరస్కరణలు, విత్‌డ్రా చేయాలంటూ బెదిరింపులు జరుగుతున్నాయని ఎస్ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. అవసరం లేకపోయినా నో డ్యూస్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు అడుగుతూ అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపు 570 నామినేషన్లు తిరస్కరించారు. అందుకే ముందు జాగ్రత్తగా సుప్రీంకోర్టును ఆశ్రయించాం. నామినేషన్ ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు మొత్తం సీసీటీవీ ఫుటేజ్‌ను భద్రపరచాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

అయితే చాలా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఆన్ చేయకుండా ఉండటం, ఆన్ చేసిన కెమెరాల ప్లగ్‌లు తొలగించడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇవన్నీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లబోతున్నాం. మా అడ్వకేట్ ఆన్ రికార్డు మహఫూజ్ నజకీ ద్వారా ఎస్ఈసీ, డీజీపీ నుంచి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారుల వరకు ప్రతి ఒక్కరూ సుప్రీంకోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేసి కంప్లయన్స్ రిపోర్టు సమర్పించాలని స్పష్టం చేశాం. ఆదేశాలను అమలు చేయకపోతే సుప్రీంకోర్టులో కంటెంప్ట్ చర్యలు తప్పవు. ప్రతి అభ్యర్థి నిర్భయంగా నామినేషన్ వేసేలా, ప్రతి ఓటరు భయంలేకుండా ఓటు వేసేలా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

– ఎన్నికల అక్రమాలపై ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్నాం

: మల్లాది విష్ణు, మాజీ ఎమ్మెల్యే

నగరపాలక సంస్థలు, జెడ్పీ, ఎంపీపీ, పంచాయతీ ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలు, పోలీసుల ఏకపక్ష వైఖరిపై ఎస్ఈసీకి ఆధారాలతో ఫిర్యాదు చేశాం. టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, పోలీసులు, రిటర్నింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరును స్పష్టంగా వివరించాం. ఎస్ఈసీ కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు ఇస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారడం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మొత్తం ఎన్నికల ప్రక్రియను భద్రపరచాలని లీగల్ సెల్ నోటీసులు ఇచ్చాం. నామినేషన్లు వేయకుండా అభ్యర్థులను పోలీస్ స్టేషన్లలో రోజుల తరబడి నిర్బంధించడం, కోర్టు ఆదేశాలు ఉన్నవారినే నామినేషన్లు వేయనివ్వడం ఏ ప్రజాస్వామ్యం? పోలీసులపై కూడా ఆధారాలతో ఫిర్యాదులు ఇచ్చాం. అక్రమ యాప్‌ల ద్వారా ఓటర్ల సమాచారం వినియోగిస్తున్న అంశాన్ని ఎస్ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. గిద్దలూరు, అన్నమయ్య, శ్రీకాళహస్తి సహా పలు ప్రాంతాల అక్రమాలపై ఆధారాలు అందించాం. నామినేషన్లు, సీసీటీవీ, సర్టిఫికెట్లు, ఎన్ఓసీల విషయంలో అక్రమాలకు పాల్పడే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగుతుంది.

– నామినేషన్లు చింపేస్తున్నా ఎస్ఈసీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

: కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ

ఎన్నికలు పారదర్శకంగా జరుగుతున్నాయని ఎస్ఈసీ చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో నామినేషన్లు చింపేయడం, చిన్నచిన్న కారణాలతో తిరస్కరించడం, కోర్టు ఆదేశాలున్నా భద్రత కల్పించకపోవడం జరుగుతోంది. పత్తికొండలో స్క్రూటినీ సమయంలో నామినేషన్ పత్రాలు చింపిన వీడియోలు మా దగ్గరకు వచ్చాయి. వాటిని ఎస్ఈసీకి అందించాం. బనగానపల్లిలో వైయస్ఆర్‌సీపీ సర్పంచ్ అభ్యర్థిని పోలీసు అధికారి కొట్టిన ఘటనకు సంబంధించిన ఆధారాలను కూడా అందించాం. మేము ప్రతిరోజూ వీడియోలు, ఆధారాలతో ఎస్ఈసీ ముందు పెడుతున్నా ఒక్క అధికారిపైనైనా చర్య ఎందుకు తీసుకోవడం లేదు? ఒక్క అధికారిని సస్పెండ్ చేస్తే మిగతా అధికారుల్లో భయం ఉంటుంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నాలకు వైయస్ఆర్‌సీపీ భయపడదు. ఎన్ని బెదిరింపులు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

సర్పంచ్ ఎన్నికలను కూడా రాజకీయ యుద్ధంగా మార్చేశారు

: వెన్నపూస రవీంద్రారెడ్డి, వైయస్ఆర్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు

సర్పంచ్ ఎన్నికలు గ్రామ ప్రజలు కలిసి మంచి వ్యక్తిని ఎన్నుకునే పార్టీ గుర్తులు లేని ఎన్నికలు. కానీ చంద్రబాబు కూటమి నేతలు వాటినీ రాజకీయంగా మార్చి గ్రామాల్లో వర్గ వైషమ్యాలను పెంచుతున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో నామినేషన్లు, స్క్రూటినీ, పోలింగ్, కౌంటింగ్ దశల్లో దౌర్జన్యాలకు పాల్పడి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకునే ప్రయత్నం చేశారు. స్థానిక సంస్థల ద్వారా వచ్చే నిధులపై ఆధిపత్యం కోసం వైయస్ఆర్‌సీపీ మద్దతుదారు అభ్యర్థులను అడ్డుకోవాలని చూస్తున్నారు. వైయస్ఆర్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే ప్రజల తరపున ప్రశ్నిస్తారనే భయంతో పోలీసులను అడ్డుపెట్టుకుని స్థానిక సంస్థలను కైవసం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎస్ఈసీ నుంచి ఆదేశాలు వెళ్తున్నాయని చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఎస్ఐలు, సీఐలు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఈ నెల 26న జరగనున్న మొదటి విడత సర్పంచ్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించడంతో పాటు సీసీ కెమెరాలు, వెబ్ కెమెరాలు ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా పోలింగ్, కౌంటింగ్ నిర్వహించాలి. ఈ అంశాలపై కలెక్టర్లు, ఎస్పీలు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వినతిపత్రం అందించాం.

ఎస్ఈసీని కలిసిన వారిలో వైయస్ఆర్‌సీపీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అంకంరెడ్డి నారాయణమూర్తి, ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, యోహాన్ రాజు, బూత్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కర్నూలు మాజీ మేయర్ బీవై రామయ్య, అధికార ప్రతినిధి షరీఫ్, బొందిలి విభాగం నేత నరేంద్ర సింగ్, తదితరులు ఉన్నారు.

## పెట్టుబడులు, ఉద్యోగాలపై కూటమి ప్రభుత్వం అబద్ధాలు

**తాడేపల్లి: సి.కె న్యూస్ ప్రతినిధి** రాష్ట్రానికి రూ.32 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం, 20 లక్షల ఉద్యోగాలు కల్పించామంటూ చంద్రబాబు, లోకేష్ గాలి మాటలు చెబుతున్నారని.. ప్రభుత్వానికి దమ్ముంటే ఆయా పెట్టుబడులు ఎక్కడ పెట్టారో, ఉద్యోగాలు ఎవరికి ఇచ్చారో అన్ని వివరాలతో రికార్డులు బయట పెట్టాలని వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ సవాల్ విసిరారు. పెట్టుబడుల సదస్సు విఫలమైన తర్వాత మంత్రి లోకేష్ పిచ్చి పట్టినట్లు మాజీ సీఎం శ్రీ వైయస్ జగన్‌పై అవాకులు చెవాకులు పేలుతున్నారని, ఇదే కొనసాగిస్తే తామూ ఢీటుగా స్పందిస్తామని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కొండా రాజీవ్‌గాంధీ హెచ్చరించారు.

ప్రెస్ మీట్లో కొండా రాజీవ్ గాంధీ ఇంకా ఏమన్నారంటే..:

కూటమి పాలనలో అబద్దాల ప్రచారం:

కూటమి రెండున్నరేళ్లుగా సాగిస్తున్న అక్రమాలు, అరాచకాల పాలన కాస్తా ఇప్పుడు అబద్దాల పాలనగా మారిపోయింది. సకల శాఖ మంత్రి అయిన నారా లోకేష్ పొద్దున లేస్తే అబద్ధాలు, మధ్యాహ్నం అబద్దాలు, రాత్రయితే అబద్దాలతో కాలం గడుపుతున్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉంటూ ఇలా అబద్దాలు మాట్లాడుతుంటే.. ఇక రాష్ట్రంలో విద్యాశాఖ పరిస్థితి ఎలా ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. నిన్న కాక మొన్న విశాఖలో పెట్టిన పెట్టుబడుల సదస్సు తర్వాత చంద్రబాబు, లోకేష్ అనేక అబద్ధాలను ప్రచారం చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు, లోకేషే పరిశ్రమలు తీసుకొచ్చారనేలా ఈ ప్రచారం ఉంది. వీరి పిచ్చి పరాకాష్టకు చేరిందనడానికి ఈ అబద్దపు ప్రచారమే నిదర్శనం.

జగన్‌గారిపై లోకేష్ పిచ్చి మాటలు:

జగన్‌గారిని ఉద్దేశించి బర్నాల్ పేరుతో నారా లోకేష్ ఎక్స్ లో ఓ ట్వీట్ పెట్టారు. జగన్‌గారిని విమర్శించే స్థాయి తనది కాదని లోకేష్ గుర్తు పెట్టుకోవాలి. ఓ మంత్రి, ముఖ్యమంత్రికి కొడుకు అయిన మీరు.. ఓ మాజీ ముఖ్యమంత్రిని ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు 40 శాతం ఓటు బ్యాంకు కలిగిన ఓ పార్టీ అధినేత, ఓ ప్రజా నాయకుడి గురించి మాట్లాడుతున్నప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాల్సిన బాధ్యత మీపై ఉంది. ఎందుకంటే, మాట అనడం చాలా సులువు. మీ ఇంటికి మా ఇల్లు ఎంత దూరమో, మా ఇంటికీ మీ ఇల్లూ అంతే దూరమని గుర్తు పెట్టుకోండి. మీరు బర్నాల్ గురించి ప్రస్తావించారు, మేం జెల్యుసిల్ గురించి చెప్తున్నాం. మీ తల తీసుకెళ్లి ఎక్కడ పెట్టుకుంటారు? మీరు ఇలా అవాకులు, చవాకులు పేలితే మేం వాస్తవాలతోనే కాదు, ఘాటైన విమర్శలు చేసేందుకూ వెనుకాడం.

దమ్ముంటే ఆ రికార్డులు బయట పెట్టాలి:

మీరు అధికారంలోకి వచ్చాక ఈ రెండున్నరేళ్ల కాలంలో మీరు ఎన్ని పెట్టుబడుల సదస్సులు పెట్టారు, మీ నాన్న గతంలో ఎన్ని పెట్టుబడుల సదస్సులు పెట్టారు. మీరు ఐదు పెట్టుబడుల సదస్సులు పెట్టారు. ఈసారి సదస్సు వదిలేస్తే , గతంలో పెట్టిన సదస్సుల ద్వారా రూ.32 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 20 లక్షల పైచిలుకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇంతకీ ఆ పెట్టుబడులు పెట్టిన కంపెనీలు ఏంటి, అవి ఎక్కడున్నాయి, అవి ఇచ్చిన ఉద్యోగాలను ఎంత మంది చేస్తున్నారో వివరాలు వెల్లడించాలి.

రెండున్నరేళ్లలో తెచ్చిన కంపెనీలు సున్నా:

మీరు ఈ రెండున్నరేళ్లలో తెచ్చిన కంపెనీలు ఏంటని అడిగితే గుండు సున్నా. కేవలం నారా లోకేష్ అనే వ్యక్తి అబద్దాలను 2.0కి తీసుకెళ్లారు. నేనే కంపెనీలు తెచ్చానని చెప్తున్న లోకేష్.. అవేంటో అడిగితే చెప్పలేరు. పార్లమెంట్‌లో ఇదే ప్రశ్న మా ఎంపీ మిథున్‌రెడ్డి గారు అడిగితే కేంద్రమంత్రి జితిన్ ప్రసాద్ 10 ప్రాజెక్టులు మాత్రమే ప్రారంభం అయ్యాయని తేల్చేశారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు కేవలం రూ. 6962 కోట్లు అని, ఇచ్చిన ఉద్యోగాలు కేవలం 22 అని కేంద్ర మంత్రి చెప్పారు. కానీ మీరు లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలని ఊదర గొడుతున్నారు. మీరు పెట్టిన పెట్టుబడుల సదస్సుల్లో ఏనాడైనా ఒక్క పారిశ్రామికవేత్తనైనా తీసుకొచ్చిన చరిత్ర మీకు ఉందా?

జగన్‌గారు తన హయాంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పెడితే రిలయన్స్ అంబానీ, కరణ్ అదానీ, కుమార మంగళం బిర్లా, సజ్జన్ జిందాల్, నవీన్ జిందాల్, సంజీవ్ బజాజ్, పునీత్ దాల్మియా, అర్జున్ ఒబెరాయ్, సుమన్ సిన్హా, ఇండియా సిమెంట్స్ శ్రీనివాసన్.. ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాలానే ఉంది. ఇలాంటి గొప్ప పారిశ్రామిక వేత్తల్ని తీసుకొచ్చిన రికార్డు జగన్‌గారిది. కానీ మీరు పెట్టిన సదస్సులకు హాజరైన ఇలాంటి పారిశ్రామిక వేత్తల్ని చూపించగలరా?

ఎన్టీఆర్ నుంచి జగన్ వరకూ అందరిపైనా విషప్రచారాలే:

విద్యుత్ వాడకం ఆధారంగా పరిశ్రమల్ని లెక్కిస్తే 2023--24 కన్నా 2025--26లో తక్కువగానే ఉంది. ఆర్థిక వృద్ధి రేటులోనూ 0.15 శాతం మాత్రమే వృద్ధి ఉంది. ఆర్థిక వృద్ధి రేటు పెరగలేదు. పన్నుల ఆదాయం పెరగలేదు. నిరుద్యోగిత తగ్గలేదు. అటువంటప్పుడు పెట్టుబడులు వచ్చాయని ఎలా చెబుతారు? అంటే మీ పెట్టుబడులన్నీ గాల్లో మేడలు, నీటిపై రాతలేనా? జగన్మోహన్ రెడ్డి గారు పరిశ్రమలు తెస్తే, అవి పారిపోయాయని అబద్దాలు ప్రచారం చేస్తున్నారు.

ఇప్పుడు రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరిమేస్తున్నారు:

కానీ, నిజానికి ఇప్పుడు రాష్ట్రం నుంచి పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకపోవడం వల్ల, రాష్ట్రంలో ఎల్ ట్యాక్స్, ఎన్ ట్యాక్సులు డిమాండ్ చేయడం వల్ల పారిశ్రామిక వేత్తలు పారిపోతున్నారు. గత ఏడాది పెట్టుబడుల సదస్సులో వచ్చిన పెట్టుబడులు గ్రౌండ్ అయిన వివరాలను బయటపెట్టే దమ్ము చంద్రబాబు, లోకేష్‌కు ఉందా?

మొన్న విశాఖలో చిన్న పిల్లల్ని, విద్యార్థుల్ని తీసుకొచ్చి, సూటు, బూట్లు వేసి పారిశ్రామిక వేత్తలుగా చూపించారు. మీరు పెట్టిన పెట్టుబడుల సదస్సు విశాఖపై ప్రేమతో కాదు

## సంపాదకీయం

# కూటముల కాలం!

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇంత అశాంతిగా ప్రపంచం ఎప్పుడూ లేదు. ఊహించని చోట్ల యుద్ధాలతో ప్రపంచం ముక్కలవుతోంది, ఇంధన సంక్షోభం ప్రతి దేశాన్నీ తాకుతోంది. సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. వీటన్నింటిలో పెద్దది ఇరాన్ యుద్ధం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం.. ఇప్పుడు ఎనిమిదో నెలలో ఉంది. సుదీర్ఘ యుద్ధంలో స్పష్టమైన విజేత కనిపించడం లేదు. త్వరగా రాజకీయ మార్పు తీసుకురావాలన్న ప్రణాళిక ఫలించలేదు. బలప్రయోగానికి ఉన్న పరిమితులు బయటపడ్డాయి, ఆర్థిక అభద్రత పెరిగింది, ప్రజలు అనవసరంగా బాధలు పడుతున్నారు. ఇలాంటి అనిశ్చితిలో దేశాలు తమ భద్రతకు కొత్త భాగస్వాములను వెతుక్కుంటున్నాయి. అందులో ముఖ్యమైనది మక్కా ఒప్పందం. 2026 ఆగస్టు 7న సౌదీ అరేబియా, టర్కీ, పాకిస్థాన్ పవిత్ర నగరం మక్కాలో త్రైపాక్షిక పరస్పర రక్షణ ఒప్పందం చేసుకున్నాయి. ఏ ఒక్క దేశంపై జరిగిన సాయుధ దాడినైనా మూడింటిపై దాడిగా పరిగణిస్తామని అందులో ఉంది. దీనికి ముందు 2025 సెప్టెంబరులో సౌదీ, పాకిస్థాన్ ఇదే తరహా పరస్పర రక్షణ ఒప్పందం చేసుకున్నాయి. దోహాపై ఇజ్రాయెల్ దాడి చేసిన కొద్దిరోజులకే అది జరిగింది. కొత్త ఒప్పందంలో ముగ్గురి బలాలు ఒకదానికొకటి పూరకంగా ఉన్నాయి. టర్కీ రక్షణ పరిశ్రమ, సైనిక అనుభవం; సౌదీ ఆర్థిక బలం, భౌగోళిక స్థానం; పాకిస్థాన్ అణు నిరోధక శక్తి. అందుకే కొందరు విశ్లేషకులు దీన్ని మధ్యప్రాచ్యంలో మూడో "శక్తి కేంద్రం"గా, అమెరికా వైదొలగే పరిస్థితికి "బీమా"గా అభివర్ణిస్తున్నారు. అయితే ఇది సైనిక కూటమి కాదని సౌదీ అరేబియా ప్రత్యేకంగా ప్రకటించింది. అణు అంశాలతోనూ దీనికి సంబంధం లేదని చెప్పింది. టర్కీ, పాకిస్థాన్ పెద్దఎత్తున సైన్యాన్ని సౌదీకి పంపే అవకాశం లేదని విశ్లేషకులు అంటున్నారు. పైగా పూర్తి ఒప్పంద పాఠాన్ని ఇంకా ప్రజల ముందు ఉంచలేదు, పదకొండు నెలల క్రితం నాటి సౌదీ-పాక్ ఒప్పందంలోని నిబంధనలు కూడా ఇప్పటికీ రహస్యమే. అందువల్ల ఇది కాగితంపై ఉన్నంత బలంగా నేలమీద ఉంటుందా అనే ప్రశ్న మిగిలే ఉంది.

రెండో పరిణామం బదర్ ఒప్పందం (ఎంఓయూ). దీని ప్రభావం ఇంకా పూర్తిగా విశ్లేషణలోకి రాలేదు, కానీ ఇది కూడా చిన్నదేమీ కాదు. 2026 అక్టోబర్ 21న దోహాలో పాకిస్థాన్, టర్కీ, ఖతార్, ఇండోనేషియా బహుపాక్షిక రక్షణ సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి. రక్షణ ఉత్పత్తి, సాంకేతిక శిక్షణ, పరిశోధనలో సహకారం దీని లక్ష్యం. మక్కా ఒప్పందంలా ఇది "ఒకరిపై దాడి అందరిపై దాడి" అనే రక్షణ హామీ కాదు, ఇది రక్షణ పరిశ్రమల భాగస్వామ్యం. ఆయుధాల కోసం పాశ్చాత్య దేశాలపై ఆధారపడటాన్ని, దానితో వచ్చే రాజకీయ షరతులను తగ్గించుకునే ప్రయత్నమే దీని వెనుక ఉందని పరిశీలకులు చెబుతున్నారు. ఎవరెవరు ఏం ఇస్తారో చూస్తే చిత్రం స్పష్టమవుతుంది. టర్కీ సాంకేతికత, డ్రోన్లు, వాహనాలు, నాటో అనుభవాన్ని ఇస్తుంది. పాకిస్థాన్, ఇండోనేషియా ఉత్పత్తి సామర్థ్యాన్ని, సాంకేతిక సిబ్బందిని అందిస్తాయి. ఖతార్ పెట్టుబడులు పెడుతుంది. టర్కీ యుద్ధనౌకల ప్రాజెక్టు పాకిస్థాన్‌తో, రక్షణ పరిశ్రమ సంబంధాలు ఖతార్, ఇండోనేషియాతో ఇప్పటికే ఉన్నాయి. ఇవన్నీ ఇప్పుడు ఒకే చట్రంలోకి వచ్చాయి.

ఆర్థికంగా బలహీనంగా ఉన్న పాకిస్థాన్‌కు ఇది పెద్ద వరమే. నిధులు, ఆధునిక సాంకేతికత, ఆయుధాలు పొందే దారులు దానికి ఇప్పుడు ఎక్కువయ్యాయి. పైగా పాకిస్థాన్ దౌత్య ప్రతిష్ఠ కూడా పెరిగింది. ఇరాన్‌తో కాల్పుల విరమణకు అమెరికా ఒప్పుకోవడం పాకిస్థాన్‌పై అభిమానంతోనే అని ట్రంప్ అన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య చర్చల్లో సంధానకర్తగా నిలబడిన దేశం, ఇప్పుడు గల్ఫ్ సంపదతో, టర్కీ సాంకేతికతతో జతకట్టింది. ఈ బలాన్ని అది భారత్‌కు వ్యతిరేకంగా ఎలా ఉపయోగిస్తుందన్నదే మన ఆందోళన. ఇందులో పొంచి ఉన్న మరో సూక్ష్మమైన ప్రమాదం కూడా ఉంది. మనం ఇండోనేషియాకు బ్రహ్మోస్ వంటి క్షిపణులను ఎగుమతి చేస్తున్నాం. ఆ దేశం బదర్ భాగస్వామి కావడంతో, మన రహస్య సాంకేతిక సమాచారం ఈ కూటమిలోని ఇతర సభ్యులకు చేరకుండా చూసుకోవడం బాధ్యత.

మరి భారత్ ఏం చేయాలి? ముందుగా, ఆందోళన పడటం ఎంత తప్పో, పట్టించుకోకపోవడం కూడా అంతే తప్పు. ఈ ఒప్పందం జాతీయ భద్రతపై, ప్రాంతీయ శాంతిపై చూపే ప్రభావాలను పరిశీలిస్తున్నామని విదేశాంగ శాఖ ఆగస్టు 11న చెప్పింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని కూడా స్పష్టం చేసింది. ఇక్కడ మనకు ఆందోళన కలిగించే అంశం ఒప్పంద పాఠంలోని పదాలు కాదు, నేతల మాటలు. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇజ్రాయెల్‌తో పాటు భారత్ పేరును కూడా లక్ష్యంగా ప్రస్తావించారు. పైకి భారత వ్యతిరేక ఎజెండా లేకపోయినా, పాకిస్థాన్ తన ఎజెండాను ఈ వేదికల ద్వారా ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుందని అనుకోవాలి. అదే సమయంలో అతిగా స్పందించడం కూడా మంచిది కాదు. ఇది ప్రస్తుతానికి రాజకీయ భద్రతా అనుసంధానమే తప్ప పూర్తి సైనిక కూటమి కాదని, వివరాలు తెలిసేవరకు తొందరపడి నిర్ణయాలకు రావద్దని మాజీ రాయబారులు, విశ్లేషకులు సూచించారు. పాకిస్థాన్ మొదటి నుంచీ సీటో, సెంటో, బాగ్దాద్ ఒప్పందం వంటి సైనిక కూటముల్లో చేరుతూ వచ్చిన దేశం. భారత్ మార్గం వేరు. మన విదేశాంగ విధానానికి పునాది వ్యూహాత్మక స్వతంత్రత. నెహ్రూ కాలం నాటి అలీనవిధానం ఇప్పుడు బహుముఖ భాగస్వామ్య విధానంగా కొనసాగుతోంది, అదే మనకు సరైన బాట. కాబట్టి ఇప్పుడు కొన్ని పనులు తప్పనిసరి. మొదటిది, మక్కా ఒప్పందం కాగితాల్లోనే ఉంటుందా లేక ఆచరణలో సైనిక ఏర్పాటుగా మారుతుందా అన్నది నిశితంగా గమనించడం. కొత్త దేశాలు కూడా చేరవచ్చనే ఊహాగానాలు ఉన్నాయి. రెండోది, రక్షణ సాంకేతికత విషయంలో గట్టి రక్షణ గోడలు కట్టుకోవడం. మూడోది, చమురు సరఫరాకు, హార్మూజ్ వంటి సముద్ర మార్గాల్లో మన వాణిజ్య నౌకల స్వేచ్ఛా ప్రయాణానికి కీలకమైన సౌదీ, ఖతార్ వంటి గల్ఫ్ దేశాలతో, ఇరాన్‌తో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలపరచుకోవడం. నాలుగోది, రక్షణ ఉత్పత్తుల్లో స్వయంసమృద్ధిని వేగంగా సాధించడం, ఎందుకంటే సొంత బలమే అసలైన కవచం. మధ్యప్రాచ్యం తన భద్రతా వ్యవస్థను తానే రూపొందించుకుంటోంది, ఇందులో అమెరికా ప్రభావం తగ్గుతున్నట్టు కనిపిస్తోంది. ఈ మార్పులో భారత్ ప్రేక్షకుడిగా ఉండకూడదు. ఎవరికీ బందీ కాకుండా, అందరితో మాట్లాడగలిగే, అందరికీ అవసరమయ్యే శక్తిగా ఎదగడమే మన దౌత్యం ముందున్న అసలు పరీక్ష!

## పనికొచ్చే పలుకు



# ధైర్యం చూపితే.. మీరూ రోజర్ బానిస్టరే!

భయం.. ఇది కేవలం మన మనసు సృష్టించుకున్న ఒక భ్రమ మాత్రమే. మనలోని అసలైన శక్తిసామర్థ్యాలను బయటకు రాకుండా అడ్డుకునేది అదే. అందుకే భయాన్ని వదిలి జీవితంలో ముందుకు సాగండి. ఒకప్పుడు ప్రపంచమంతా ఒక విషయం నమ్మేది. "మనిషి నాలుగు నిమిషాల్లో ఒక మైలు దూరం పరిగెత్తడం అసాధ్యం. అలా పరిగెడితే శరీరం తట్టుకోలేదు" అని డాక్టర్లు, నిపుణులు చెప్పేవారు. ఎన్నో ఏళ్లు ఎందరో పరుగువీరులు ప్రయత్నించారు, కానీ ఎవరూ ఆ హద్దును దాటలేకపోయారు. చివరికి ఆ నమ్మకం అందరి మనసుల్లో గట్టిగా కూర్చుంది.

1954లో రోజర్ బానిస్టర్ అనే యువకుడు ఆ నమ్మకాన్ని నమ్మలేదు. అతను పరిగెత్తి, మూడు నిమిషాల 59 సెకన్లలో మైలు పూర్తి చేశాడు. అసలు ఆశ్చర్యం ఆ తర్వాత జరిగింది. అతని రికార్డు తర్వాత కొన్ని వారాల్లోనే ఇంకొకరు అదే ఘనత సాధించారు. ఆ తర్వాత కొనేళ్లలోనే ఎంతోమంది సాధించారు. అంటే వారి కాళ్లలో కొత్తబలం రాలేదు. "ఇది సాధ్యమే" అని తెలిసిన తర్వాత వారి మనసులో భయం పోయింది, అంతే.

దీని నుంచి మనం నేర్చుకోవాల్సింది ఒకటే. చాలాసార్లు మనల్ని ఆపేది మన శక్తి లేకపోవడం కాదు, మన మనసులో ఉన్న భయం. భయం ఎప్పుడూ ఇంకా జరగని విషయం గురించే ఉంటుంది. "ఫెయిల్ అయితే ఏంటి? నలుగురూ ఏమనుకుంటారు?" అనే ఊహలే మనల్ని వెనక్కి లాగుతాయి. అంటే మనం భయపడేది నిజానికి కాదు, మన ఊహకు.

భయాన్ని జయించడానికి కొన్ని చిన్న మార్గాలు:

చిన్నగా మొదలుపెట్టండి. ఒకేసారి పెద్ద అడుగు వేయాల్సిన అవసరం లేదు. రోజుకు ఒక చిన్న ధైర్యమైన పని చేయండి. కొత్త వ్యక్తితో మాట్లాడటం, ఒక సందేహం అడగడం లాంటివి. ఈ చిన్న గెలుపులే పెద్ద ధైర్యానికి పునాది.

చెత్తగా ఏం జరగవచ్చో ఆలోచించండి. చాలాసార్లు ఆ "చెత్త" కూడా మనం తట్టుకోగలిగేదే అని అర్థమవుతుంది. అప్పుడు భయం సగం తగ్గిపోతుంది.

ఓటమిని పాఠంగా చూడండి. పడిపోవడం తప్పు కాదు. పడినచోటే ఉండిపోవడం తప్పు.

మీ "నాలుగు నిమిషాల గోడ" ఏదో గుర్తించండి. "ఇది నా వల్ల కాదు" అని మీరు అనుకుంటున్న విషయం నిజంగా అసాధ్యమా? లేక ఎవరో చెప్పిన మాట మీరు నమ్ముతున్నారా? అని ప్రశ్నించుకోండి.

ధైర్యం అంటే భయం లేకపోవడం కాదు. భయం ఉన్నా అడుగు ముందుకు వేయడమే ధైర్యం. మొదటి అడుగు వేసిన క్షణమే భయం చిన్నదవుతుంది, ఆత్మవిశ్వాసం పెద్దదవుతుంది.

ఈ రోజే ఒక అడుగు వేయండి. మీ ముందున్న గోడ మీరు అనుకున్నంత ఎత్తైనది కాకపోవచ్చు!

# డేటా యుద్ధానికి సిద్ధమా!?



2015 డిసెంబరులో ఉక్రెయిన్‌లో కొన్ని లక్షల మంది ఇళ్లు ఒక్కసారిగా చీకటిలో మునిగిపోయాయి. ఎక్కడా బాంబు పేలలేదు. ఒక్క సైనికుడూ సరిహద్దు దాటలేదు. విద్యుత్ సరఫరా వ్యవస్థల్లోకి చొరబడిన సైబర్ దాడే ఆ అంధకారానికి కారణం. అంతకు ఎనిమిదేళ్ల ముందే, 2007లో ఎస్టోనియా దేశం బ్యాంకులు, ప్రభుత్వ వెబ్‌సైట్లు, మీడియా సంస్థలు వారాల తరబడి స్తంభించిపోయే సైబర్ దాడులను ఎదుర్కొంది. ఇరాన్ అణు కేంద్రాల్లో యంత్రాలను లోపలి నుంచే ధ్వంసం చేసిన 'స్టక్స్‌నెట్' వైరస్ కథ కూడా అందరికీ తెలిసిందే. ఈ ఉదాహరణలన్నీ చెప్పేది ఒక్కటే. యుద్ధం ఇకపై తుపాకులు, ట్యాంకులతోనే జరగదు, కంప్యూటర్ తెరల వెనుక, డేటా ప్రవాహాల్లోనూ జరుగుతుంది. నేటి రణరంగంలో అల్గారిథమ్‌లు, కంప్యూటింగ్ శక్తి, డేటాయే అసలైన బలం. సమాచారాన్ని సేకరించడం, దొంగిలించడం, అడ్డుకోవడం, కాపాడుకోవడం, తారుమారు చేయడం.. ఇవన్నీ ఇప్పుడు ఆయుధాలే. సైబర్ దాడులు, డిజిటల్ సమాచార వ్యవస్థలతో అసలు పోరాటమే చేయకుండా శత్రువును దెబ్బతీసే శక్తి డేటాకు ఉంది. రష్యా-ఉక్రెయిన్, ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా సంఘర్షణల్లో ఇదే మళ్లీ మళ్లీ కనిపించింది. మన పొరుగునా పరిస్థితి భిన్నంగా లేదు. 2020లో భారత్-చైనా సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో, చైనాతో సంబంధం ఉన్న 'రెడ్‌ఎకో' హ్యాకర్ల బృందం మన విద్యుత్ రంగ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుందని అంతర్జాతీయ సైబర్ భద్రతా సంస్థలు నివేదించాయి. 2025లో భారత్-పాకిస్థాన్ ఘర్షణ సమయంలో కూడా సైబర్ దాడులు, తప్పుడు ప్రచారాలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. అంటే సరిహద్దు మీద సైనికుడు కాపలా కాస్తున్నట్లే, నెట్‌వర్క్ మీద కూడా కాపలా అవసరమైన కాలం వచ్చేసింది.

ఈ ముప్పు ఎక్కడో దూరంలో లేదు, రోజూ మన తలుపు తడుతోంది. నిరుడు భారత్‌కు వ్యతిరేకంగా 29 లక్షలకు పైగా సైబర్ భద్రతా ఘటనలు నమోదయ్యాయి. వీటిలో ర్యాన్సమ్‌వేర్ (డేటాను బంధించి డబ్బు డిమాండ్ చేసే దాడులు), డీడీవోఎస్ దాడులు, మాల్వేర్, వెబ్‌సైట్ల రూపురేఖల తారుమారు, డేటా చౌర్యాలు ఎక్కువయ్యాయి. యూపీఐ చెల్లింపుల నుంచి ఆసుపత్రులు, విద్యుత్ గ్రిడ్లు, బ్యాంకుల వరకు అన్నీ డిజిటల్ అయిన దేశంలో ఇది చిన్న విషయం కాదు. దీన్ని ఎదుర్కోవడానికి మనకు ఒక భద్రతా చట్రం ఉంది. సైబర్ ఘటనలను పర్యవేక్షించి స్పందించే 'ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్-ఇన్)', ముప్పుల సమన్వయానికి 'నేషనల్ సైబర్ కోఆర్డినేషన్ సెంటర్', కీలక సమాచార మౌలిక సదుపాయాల రక్షణకు 'ఎన్‌సీఐఐపీసీ', గూఢచర్యంపై నిఘా సమాచారం పంచుకునే 'సైబర్ మల్టీ-ఏజెన్సీ సెంటర్' అందులో భాగాలు. సైనిక రంగంలో 2019లో ఏర్పడిన 'డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ' కూడా ఈ ప్రయత్నంలో కీలకమే. 2022 నుంచి సైబర్ ఘటనలను ఆరు గంటల్లోగా నివేదించాలనే నిబంధన అమలులో ఉంది. నిరుడు విడుదలైన 'జాయింట్ డాక్ట్రిన్ ఫర్ సైబర్‌స్పేస్ ఆపరేషన్స్' దాడి, రక్షణ సామర్థ్యాలను ఏకం చేసే ప్రయత్నమే. అయితే సవాలు చాలా వేగంగా మారుతోంది. అత్యాధునిక కృత్రిమ మేధ (ఏఐ) తనకుతానుగా లోపాలను కనిపెట్టగలదని, ఫిషింగ్ దాడులు చేయగలదని, సమాచారాన్ని సేకరించగలదని సెర్ట్-ఇన్ ఇటీవల హెచ్చరించి, ప్రతిచర్యల పత్రాన్ని కూడా విడుదల చేసింది. భవిష్యత్తులో క్వాంటం కంప్యూటర్లు నేటి ఎన్‌క్రిప్షన్‌ను ఛేదించే ప్రమాదం కూడా ఉంది. అందుకే 'నేషనల్ క్వాంటం మిషన్' ద్వారా సురక్షిత సాంకేతికతలను అభివృద్ధి చేస్తూ, 'క్వాంటం-నేఫ్ ఎకోసిస్టమ్' వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, సింగపూర్ సంస్థలతో సహకారం, సైబర్ సిబ్బంది శిక్షణ కోసం బిట్స్ పిలానీతో భాగస్వామ్యం, నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ ద్వారా పరిశోధనల ప్రోత్సాహం కూడా కొనసాగుతున్నాయి. 'రక్షణ దళాల విజన్ 2047' కూడా నమ్మకమైన ఏఐ, స్వదేశీ స్వయంచాలిత దాడి-రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు, వాటి నిరోధక సాంకేతికతలను సమకూర్చుకోవాలని నొక్కిచెబుతోంది.

**రేపు ఉదయం లేచేసరికి మీ ఫోన్‌లో యూపీఐ పనిచేయకపోతే? ఏటీఎంలు మూగబోతే, ఇంట్లో కరెంటు రాకపోతే, ఆసుపత్రి రికార్డులు మాయమైతే? ఇదంతా ఏ శత్రు సైనికుడూ గడప దాటకుండానే జరిగిపోవచ్చు. అదే 'డేటా యుద్ధం'.. కనిపించని రణరంగం! నిరుడు మన దేశంపై 29 లక్షలకు పైగా సైబర్ దాడులు జరిగాయి. మరి అలాంటి యుద్ధాలను ఎదుర్కోవడానికి భారత్ సిద్ధంగా ఉన్నట్టేనా?**

ఇంతకూ ఇప్పుడు మనం ఏం చేయాలి? మొదటిది, ఇతర దేశాల అనుభవాల నుంచి నేర్చుకోవడం. స్వయంచాలిత డ్రోన్ల సమూహాల నిర్వహణలో బ్రిటన్, మానవరహిత వైమానిక వ్యవస్థల్లో దక్షిణ కొరియా, నిఘా వ్యవస్థల్లో అమెరికా సాధించిన పురోగతిలో మనకు పాఠాలున్నాయి. చైనా అనుసరిస్తున్న సైబర్ వ్యూహాలను నిశితంగా గమనిస్తూ ప్రతిచర్యలకు ముందే సిద్ధంగా ఉండాలి. రెండోది, కేవలం కొనుగోళ్లపై ఆధారపడకుండా సొంత ఆవిష్కరణలపై దృష్టి పెట్టడం. 'ఆత్మనిర్భర్ భారత్' నినాదం ఇక్కడే నిజంగా పరీక్షకు నిలుస్తుంది. ఎందుకంటే విదేశీ సాఫ్ట్‌వేర్, పరికరాలపైనే ఆధారపడితే, అవి మన భద్రతకే బలహీనత కావచ్చు. విద్యాసంస్థలు, డీఆర్‌డీవో, రక్షణ పరిశ్రమ, స్టార్టప్‌లు కలిసి పనిచేసేలా భాగస్వామ్యాలను బలోపేతం చేయాలి. మూడోది, మనుషులు. యంత్రాలకన్నా వాటిని నడిపే నిపుణులే కీలకం. ఏఐ నిపుణులు, డేటా సైంటిస్టులు, ఇంజినీర్లతో కూడిన ప్రత్యేక 'డేటా యుద్ధ బలగం' ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచించాలి. డ్రోన్లు, ఉపగ్రహాలు, సెన్సర్లు నిరంతరం డేటా ప్రవాహాన్ని సృష్టిస్తున్న ఈ కాలంలో, 2040 నాటికి పాకిస్థాన్, చైనా సరిహద్దులతో పాటు ఇండో-పసిఫిక్ ప్రాంతంలోనూ డేటా ఆధారిత పోరాటానికి మన వ్యూహం సిద్ధంగా ఉండాలి. అయితే ఇది ప్రభుత్వం, సైన్యం బాధ్యత మాత్రమే కాదు. సైబర్ నేరగాళ్ల దృష్టిలో మన ఫోన్‌లు, పాస్‌వర్డ్‌లు, క్లిక్ చేసే ప్రతి లింకు కూడా దేశ భద్రతా వలయంలో ఒక లంకె. ఆ లంకెల్లో ఒక్కటి బలహీనమైనా మొత్తం గొలుసుకే ప్రమాదం. కాబట్టి డేటా యుద్ధంలో గెలుపు సర్వర్ గదుల్లో మాత్రమే నిర్ణయం కాదు, ప్రతి పౌరుడి జాగ్రత్తలోనూ ఉంది. ఇంటికి తాళం వేయడం ఎంత సహజమో, డిజిటల్ జీవితానికి భద్రత కల్పించుకోవడం కూడా అంతే సహజం కావాలి!



వ్యాయామం చేసేటప్పుడు కూడా ముక్కుతోనే గాలి పీల్చాలని కొందరు చెబుతారు. కానీ నోరు మూసుకుని నాలుగంతస్తుల మెట్లు వేగంగా ఎక్కి చూడండి, అసలు విషయం అర్థమవుతుంది. శరీరం ఎక్కువ శ్రమ పడినప్పుడు కండరాలకు ఎక్కువ ఆక్సిజన్ కావాలి, ఎక్కువ గాలి అవసరమవుతుంది. అందుకే మనకు తెలియకుండానే నోరు తెరుచుకుంటుంది. ఇది శరీరం చేసే సహజమైన ఏర్పాటు. కాబట్టి ఇకపై కసరత్తులు చేసేటప్పుడు నియమాల గురించి ఆలోచించకుండా, ముక్కు, నోరు రెండింటితోనూ హాయిగా శ్వాస తీసుకోండి.

-మహాదేవ

## మింతల్లో మింతలు

### ఆ దొంగ... ఒక కోతి!



అమెరికాలోని మిన్నెసోటా రాష్ట్రం, ఆల్బర్ట్ లీ పట్టణం. శనివారం తెల్లవారుజామున పోలీసులకు ఒక ఫోన్ వచ్చింది: "అనుమానాస్పద వ్యక్తి చెట్టుకు వేలాడుతున్నాడు!" వెళ్లి చూస్తే, చలిలో వణుకుతున్న 'మెక్‌నగెట్' అనే స్నైడర్ మంకీ కనిపించింది. పోలీసులు దాన్ని తమ కారులో ఎక్కించుకున్నారు. "అది లాయర్‌ను, ఒక అరటిపండును అడిగింది, అదే వరుసలో!" అని పోలీసులు సరదాగా పోస్ట్ పెట్టారు. చివరకు ఆ కోతి తన యజమాని చెంతకు చేరింది.




## క్రేజీ ప్రోమోతో మెగాస్టార్ ఓటిటి షో..

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి అవైటెడ్ ఓటిటి డెబ్యూ కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి డిగ్గక స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ 'మెగావర్స్' అంటూ ఓ సెన్సేషనల్ టాక్ షోని అనౌన్స్ చేసి బిగ్ అప్డేట్ అందించారు. పైగా ఈ షోకి అనేకమంది బిగ్ స్టార్స్ ఎంట్రీ కూడా ఉండడంతో ఆడియెన్స్ మరింత ఎగ్జైట్ అయ్యారు.

అయితే రీసెంట్ గా దర్శనమిచ్చిన ప్రమోషన్స్ హోర్డింగ్స్ లో చిరంజీవి పేరులో చీ అనే అక్షరం మిస్ కావడం మంచి సస్పెన్స్ ని సెట్ చేసింది. ఎందుకు మిస్ చేశారు అనేది అంతగా వైరల్ గా మారడంతో దీనిపైనే క్రేజీ ప్రోమోని ఇప్పుడు మెగాస్టార్ ఓటిటి షోపై మరింత ఆసక్తి రేకెత్తించారు నెట్ ఫ్లిక్స్ వాళ్ళు.

ఇక ఫైనల్‌గా ఆ చీ కి అర్ధం నెట్ ఫ్లిక్స్ అనే చిరు లుక్‌ని రివీల్ చేసి ఇది నా అడ్డా అంటూ ముగించారు. ఇలా మొత్తానికి ఈ షో విషయంలో ఫ్యాన్స్ కి ఇదో బిగ్ రివీల్ అని చెప్పొచ్చు. అయితే స్ట్రీమింగ్ ఎప్పుడు నుంచి అనేది మాత్రం ఇంకా రివీల్ చేయలేదు. ఈ వివరాలు రావాల్సి ఉంది.

## మరోసారి ధనుష్‌కి హ్యాండిచ్చిన తమిళ తంబీలు?



కోలీవుడ్ సహా తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉన్న తమిళ హీరోస్ లో అసురన్ ధనుష్ కూడా ఒకరు. అయితే ధనుష్ నుంచి లేటెస్ట్ గా వచ్చిన సినిమానే 'ఓం'. బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం అమరన్ దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కించిన ఈ సినిమా మొదటి వీకెండ్ కే 100 కోట్లకు పైగా రాబట్టింది కానీ తమిళనాట వసూళ్లు మాత్రం చెప్పుకోదగ్గ రేంజ్ లో కనిపించడం లేదు.

ఈ సినిమాకి తెలుగు సహా ఓవర్సీస్ మార్కెట్ లో బాగానే వసూళ్లు కనిపిస్తున్నాయి కానీ సొంతం స్టేట్‌లోనే మరోసారి ధనుష్ సినిమాకి తమిళ ఆడియెన్స్ హ్యాండిచ్చినట్టు తెలుస్తుంది.

నిన్న సోమవారం కేవలం 3 కోట్ల మేర గ్రాస్ మాత్రమే తమిళనాట వచ్చినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇది మాత్రం చాలా తక్కువే అని చెప్పాలి. గతంలో 'సార్' సినిమాకి కూడా మన దగ్గర కంటే అక్కడే తక్కువ వసూళ్లు నమోదు అయ్యాయి. మళ్ళీ ఇప్పుడు ఓం డల్ పెర్ఫామెన్స్ చేస్తుంది. మరి ఫైనల్‌గా తమిళనాట ఓం ఎక్కడ వరకు వెళ్లి ఆగుతుందో చూడాలి.

## త్రిష పేరుతో సేవా సంస్థ..



సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి త్రిష పేరు ఇప్పుడు తమిళ రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారుతోంది. ఇప్పటికే సీఎం విజయ్‌తో సంబంధం వంటి అంశాలతో నిత్యం వార్తల్లో నిలుస్తున్న ఆమె పేరుతో తమిళనాడులో ఓ కొత్త సేవా సంస్థ ప్రారంభం కావడం ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. అంతేకాదు.. మాజీ ముఖ్యమంత్రి, దివంగత నాయకురాలు జయలలితతో త్రిషను పోలుస్తూ, ఆమెను జయలలిత రాజకీయ వారసురాలిగా భావిస్తున్నామని సంస్థ నిర్వాహకులు ప్రకటించడం మరింత చర్చకు దారితీసింది.

వివరాల్లోకి వెళితే.. తిరునల్వేలిలో 'ఇళయ పురట్చి తలైవి త్రిష పేరవై' (యువ విప్లవ నాయకి త్రిష సేవా సంస్థ) పేరుతో కొత్త సంఘం ఏర్పాటైంది. ఈ సంస్థ వ్యవస్థాపకుడిగా చెప్పుకుంటున్న రాజగోపాల్ తాజాగా సంఘం లోగోను ఆవిష్కరించారు. అలాగే నూతనంగా నియమించిన నిర్వాహకులను మీడియాకు పరిచయం చేశారు. ఈ సంఘం లోగోపై 'పదవుల కోసం కాదు.. తమిళ ప్రజల హక్కుల కోసం!' అనే నినాదాన్ని పొందుపరిచారు. దీంతో ఈ సంస్థ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు, భవిష్యత్తు కార్యాచరణపై ఆసక్తి నెలకొంది.

సంస్థ ప్రారంభం సందర్భంగా రాజగోపాల్ మీడియాతో మాట్లాడుతూ త్రిష వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత సమర్థవంతమైన పాలన అందించారని, అమెలాగే త్రిష కూడా మంచి వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు కలిగినవారని అభిప్రాయపడ్డారు. త్రిష రాజకీయాల్లోకి వస్తే తమిళనాడు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో మంచి పథకాలు, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

తాము త్రిషను జయలలిత రాజకీయ వారసురాలిగా భావిస్తున్నామని రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ ఆలోచనతోనే ఆమె పేరుతో 'ఇళయ పురట్చి తలైవి త్రిష పేరవైను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అయితే ఈ సంస్థ ఏర్పాటుకు త్రిష అనుమతి తీసుకున్నారా? ఆమెకు ఈ సంఘంతో ఏమైనా సంబంధం ఉందా? అనే విషయాలపై మాత్రం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

ఈ పేరవై కేవలం అభిమాన సంఘంగా కాకుండా ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వేదికగా పనిచేస్తుందని రాజగోపాల్ ఈ సందర్భంగా తెలిపారు. తమిళనాడు వ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు క్షేత్రస్థాయిలో చేరేలా తమ సంఘం తరఫున చర్యలు తీసుకుంటామని వివరించారు.

ప్రజల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగస్వామ్యం కావడమే తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే త్రిష రాజకీయ ప్రవేశంపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఆమె పేరుతో సేవా సంస్థ ఏర్పాటైన నేపథ్యంలో తమిళనాడు రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. ఈ పరిణామంపై త్రిష ఎలా స్పందిస్తారో చూడాలి.

## సంక్రాంతి బరిలోకి విజయ్ సేతుపతి..




త్యాగరాజన్ కుమారరాజా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పాకెట్ నావల్ చిత్రంలో మాళవిక మోహనన్, విజయ్ సేతుపతి జంటగా నటించారు.వచ్చేయేడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 14న ఈచిత్రాన్ని విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రంలోని ఇతర పాత్రలను కన్నడ నటుడు రాజ్ పి శెట్టి, కిషోర్ తదితరులు నటించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తన ఎక్స్ ఖాతాలో మాళవిక మోహనన్ ఒక వీడియో పోస్ట్ చేశారు. అందులో 'ఈ ప్రాజెక్టు కోసం శ్రమిస్తున్న కళాకారులు, సాంకేతిక నిపుణులు, చిత్ర బృందం, ఇతర సభ్యులను చూపించారు.

## హాయ్ స్టార్!




## జెట్ స్పీడ్‌లో 'ధర్మన్'..

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటించిన లేటెస్ట్ సంచలన హిట్ చిత్రం జైలర్ 2 తర్వాత చేస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ నే 'ధర్మన్'. యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ సినిమా పట్ల మంచి అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా షూట్ ని మేకర్స్ చాలా ప్లాన్డ్ గా పూర్తి చేస్తూ వస్తున్నారు. ఇలా ఈ డిసెంబర్ మూడో వారానికే మొత్తం సినిమాని ఫినిష్ చేసేయాలని చూస్తున్నట్టుగా టాక్.

ఇక ఈ సినిమాకి మేజర్‌గా మిగిలి ఉన్నది ఒక్క సంగీతం పనులే అని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. అనిరుద్ రీసెంట్ గానే వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక్కడ నుంచి కొంచెం గ్యాప్ తర్వాత మళ్ళీ ధర్మన్ లోకి దిగుతాడని తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని విలన్‌గా నటిస్తుండగా శ్రీలీల, రాశిఖన్నా తదితరులు నటిస్తున్నారు. అలాగే యూనివర్సల్ హీరో కమల్ హాసన్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.




## చిరుత పాప.. ఇంత బోల్డ్‌గా చూపిస్తే ఎలా..

నేహా శర్మ.. ఈ భామ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మొదటి సినిమా చిరుతతో అమ్మడు కూడా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఇక మొదటి సినిమాతోనే తన అందంతో



కుర్రకారును కిర్రెక్కించిన ఈ భామ ఆ తరువాత పలు సినిమాలు చేసినా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఈ మధ్యకాలంలో కొంతమంది హీరోయిన్లకు డబ్బు, పేరు సంపాదించుకోవడానికి సినిమాలే ఉండాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో అందాలను ఆరబోస్తూ ఫోటోలు, వీడియోలు పెడితే చాలు. సబ్స్క్రిప్షన్ రూపంలో నెలకు లక్షలు సంపాదించొచ్చు. అదే పనిని వృత్తిగా మార్చుకొన్న హీరోయిన్స్‌లో నేహా శర్మ కూడా ఒకరు.

నిత్యం హాట్ హాట్ ఫోటోస్‌తో సోషల్ మీడియాని షేక్ చేస్తూ.. తన సబ్స్క్రైబర్స్‌ని మనసులను దోచుకుంటూ ఉంటుంది. పండగ అయినా.. పబ్బం అయినా.. పార్టీ అయినా.. అకేషన్ ఏదైనా.. అమ్మడి ఫోటోస్ లలో అందాల ఆరబోత ఉండాల్సిందే. ఇక ఈ చిన్నదానికి తోడు ఆవిడ చెల్లి కూడా యాడ్ అయ్యింది. ఈ శర్మ సిస్టర్స్ సోషల్ మీడియాలో చేసే రచ్చ అంతా ఇంతా కాదు. వీరిద్దరూ కలిసి కనిపించారు అంటే.. ఇక కుర్రాళ్లకు పండగే. అందాల అరబోతలో ఒకరిని మించి ఒకరు పోటీపడుతూ ఉంటారు.

తాజాగా నేహా శర్మ తన పుట్టినరోజు వేడుకలను మాల్దీవులలో ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫోటోలు, అప్డేట్స్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అభిమానులకు స్వీట్ అండ్ హాట్ బర్త్‌డే ట్రీట్ ఇస్తూ, మాల్దీవుల బీచ్ వైబ్స్ మధ్య ఎంతో గ్లామరస్‌గా కనిపిస్తూ ఒక బోల్డ్ వీడియోని పోస్ట్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ బర్త్‌డే ఫోటోలలో నేహా శర్మ మరింత హాట్‌గా, సిజ్లింగ్ ఎక్స్‌పెషన్స్‌తో మెస్మరైజ్ చేసింది. వెకేషన్ మూడ్‌లో చిల్ అవుతూ ఆమె ఇచ్చిన ఫోజులు నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. బర్త్‌డే సందర్భంగా అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి ఆమెకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఫోటోలు, వీడియోలు చూసిన ఫ్యాన్స్.. నేహా ఇంత బోల్డ్ గా కనిపిస్తే అబ్బాయిలు ఏమైపోతారు అని కామెంట్స్ చేస్తున్నారు.